# పరిచయము

## యెరూషలేము మరియు దానికి ఆవల

యేసు క్రీస్తు పునరుత్థానుడైన తరువాతి తొలి సంవత్సర ములలో, దాని చుట్టుప్రక్కల ఉండిన ప్రాంతాలకు సువార్త వ్యాపించుటకు యెరూష లేము ఒక అనుకూలమైన కేంద్రముగా ఉండింది. సంఘము యెరూషలేము నుండి కొరింథు మరియు ఎఫెస్సు వంటి రోమా సామ్రాజ్యంలోని వ్యాపారపరమైన మరియు పరిపాలనా సంబంధమైన కేంద్రములకు విస్తరించుట గూర్చిన ఈ చారిత్రాత్మక ప్రకియకు, దాని ప్రమేయం దానికే ఉన్నది. ఏదేమైనప్పటికిని, చరిత్రలోని తాత్కాలికమైన ఆసక్తి కంటె ఎక్కువగా అది ప్రజలు క్రొత్త నిబంధనను పఠించునట్లు ప్రేరేపిస్తున్నది. కాలములు సమయముల గూర్చి ఎంతో కొంత తెలిసినవారికి, క్రీస్తు బోధలు మొదటి శతాబ్దమునాటి ప్రపంచంపై చూపిన ప్రభావంతో దాని సందేశం మొదలవుతుంది. పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక - బైబిలు సంబంధమైన ఇతర లిఖిత పత్రములన్నిటి వలెనే - ప్రపంచ ఆదర్శ కార్యమును గూర్చిన సందర్భంలోనికి ఔచిత్యంగా అమరుతుంది. సువార్త యెరూషలేము నుండి వ్యాపించడమును గమనించడము, చెరువులోని నీళ్లలోనికి ఒక రాతిని విసరినప్పుడు ఏక కేంద్ర వృత్తములలో తిరుగుచుండు నీటి వలయములు వెలుపటికి పయనించుచుండుటను చూడటం వలెనే ఉన్నది.

యూదయలో నివసించుచుండిన క్రైస్తవుల తొలి సమూహములో పాలస్తీనా వాస్తవ్యులైన స్థానిక యూదులుండిరి. ఆదిమ యూదు క్రైస్తవులలో అనేకులు చెప్పుకోదగినంత ఐశ్వర్యవంతులు కారు లేదా ఆశించినంత రాజకీయ అధికారం వారికి లేదు. క్రైస్తవుల విశ్వాసమును మరియు క్రొత్త ఆలోచనలను అధికార సంబంధమైన, మతపరమైన నాయకత్వంతోసహా ప్రాంతీయ యూద మతవాదము ఎదిరించినది.

పరిమితమైన వనరులు కలిగియుండిన స్థానిక యూదయ వాసుల తరువాత, బాల్యదశలో ఉండిన సంఘము యొక్క విస్తృతమును విస్తరింపజేయుటలో తోడ్పడిన రెండవ తరంగము యెరూషలేము సన్నివేశమునకు సాపేక్షంగా క్రొత్తవారైయుండి, ఏర్పడుచుండిన మార్పును అంగీకరించడంలో ఎక్కువ మక్కువ చూపిన యూదుల సమాజము నుండి కదలివచ్చినద. వీరిని అపొస్తలుల కార్యముల పుస్తకం "హెల్లేనీయులు" (గీకు భాష మాటలాడుచుండిన యూదులు) అని సంబోధించుచున్నది (అపొ. 6:1). గ్రీకు, వారి స్థానిక మాతృభాష. హెబ్రీ భాష లేదా యెరూషలేములో ఎంతో కాలంగా నివసించుచుండినవారు మాటలాడు చుండిన అరమెయిక్ భాష కాదు.

హెల్లేనీయులలో అనేకులు, బహుశా వారందరు అయియుండ వచ్చు, రోమా సామ్రాజ్యం యొక్క సుదూర మూలల్లో నివసించారు. వారిలో కనీసం కొందరైనా బానిసలై

యుండిరి. యూదయ దేశానికి దూరంగా ఉంటూ, వారు స్వాతంత్ర్యాన్ని సాధించారు; కాని స్వతంత్రులైయున్న ప్రజలుగా వారి పరిస్థితి ఎక్కువగా దైవాధీనం అన్నట్టుండింది. యజమానులు బానిసల గూర్చిన చట్టపరమైన ఆర్థిక బాధ్యతల నుండి తమ్ము నుతాము కాపాడుకోడానికి కొన్ని పర్యాయాలు బానిసలను స్వేచ్ఛగా విడిచిపెట్టుచుండెడివారు. ఈ విధంగా విడుదలైన యూదు స్వతంత్రులు వారి మూలములేమిటో లేదా ఇది మా సొంత వంశం/కుటుంబం అని ఏమని చెప్పుకోవాలో వారికి తెలియలేదు. యూదయలో నివసించు చుండిన యూదులు నిర్వాసితులైయున్న తోటి దేశస్థుల యెడల ఎంతో సానుభూతి ప్రదర్శించుచుండిరి. సుదూర స్థలాల్లో "చెదరిపోయినవారుగా" నివసించుచుండిన స్వజనుల గూర్చి వారు "the diaspora" అని చెప్పుకొనుచుండిరి.[1] గనుక చెదరిపోయిన తమ స్వజనులు తమ స్వస్థలానికి తిరిగి చేరుకొన వలసిందని కనాను దేశంలోని యూదులు వారిని ప్రోత్సహించుటకు, సాముదాయక మతపరమైన వారసత్వపు సంపద కారణమైయుండ వచ్చు. ఈనాటి ఆధునిక యూదులు చేసినట్టే, రోమా సామ్రాజ్యంలో నివసించినవారు చెదరిపోయిన వారికి ఆర్థిక ఆదరువును అందిస్తూ, వారు కనాను దేశంలో స్థిరనివాసమును తిరిగి ఏర్పరచుకోడానికి సహాయం చేసియుంటారు. అంగీకరింప బడుదురనియు, తమకు చెందియున్నవారని అక్కున చేర్చుకొన బడుదురనే నిరీక్షణతో, చెదరిపోయి యుండిన యూదులలో అనేకులు యూదయ ప్రదేశానికి చేరుకొన్నారు; కాని వారు "మేము మా సొంత స్థలంలో ఉంటున్నాము" అనే అనుభూతిని అనుభవించడానికి, పునః స్థిరనివాసం ఏర్పరచుకొనుటను మించిన విషయమయ్యింది. స్థానికంగా వాడుకలో ఉండిన భాష మరియు అచ్చటి సంస్కృతులు వారిని స్థానిక ప్రజలకు భిన్నమైనవారినిగా చూపించింది. గ్రీకు భాష మాటలాడుచుండిన యూదులు - ఇశ్రాయేలు దేశంలో సహితం, ఒకే దేవునిలో గల విశ్వాసమును వారితో కూడ పంచుకొనిన వారి మధ్య సహితం - ఇతరులతో సరైన పొందిక లేనివారుగా ఉంటున్నట్టు అర్థం చేసుకొన్నారు. గనుక హెల్లేనీయులు వారి సొంత మార్గములను అన్వేషించడానికి మొదలుపెట్టారు. వారు తమ సొంత సమాజమందిర ములను ఏర్పాటు చేసుకొని, సొంతవారే పొరుగువారై యుండు రీతిలో నివసించారు.

క్రీస్తును గూర్చిన సందేశం యూదీయ సమాజములలో వ్యాపించుటకు మొదలైనప్పుడు, హెల్లేనీయులలో అనేకులు యేసే క్రీస్తైయున్నాడు, మృతులలో నుండి లేచాడు, దేవుని కుడిపార్శ్వమున కూర్చుండి యున్నాడను సాక్ష్యమును స్వీకరించు లక్షణములు గలవారై యుండిరి. సుస్థిరులైన, స్థానిక సంస్కృతులలో పాదుకొనిపోయిన వారి స్వదేశస్థులలో అనేకుల కంటె, వారు క్రీస్తు నంగీకరించడం మూలాన నష్టపోయేది బహు తక్కువ. పెంతెకొస్తు గూర్చి ప్రకటింపబడిన కొన్ని సంవత్సరముల లోగానే, సంఘంలో హెల్లేనీయుల సంఖ్య చెప్పుకోదగినంతగా పెరిగిపోయింది. వారు యూదయలో ద్వితీయ శ్రేణికి చెందిన పౌరులుగా ఉండు పరిస్థితికి సర్దుబాటు చేసుకొన్నారు; కాని క్రైస్తవుల మధ్య, వారు సమాన ఆదరణ కోసం ఎదురుచూశారు. కాబట్టి, సంఘం ద్వారా తమలోని విధవరాండ్రకు వారాశించిన విధంగా ఆదరణ లభించకపోయేటప్పటికి, హెల్లేనీయులు తమ అసంతుష్టిని అభివ్యక్తం చేశారంటే,

అందులో ఆశ్చర్యమేమీ లేదు. సంఘం ఈ అసంతుష్టి గూర్చిన వివరమును ఆలకించింది. తత్ఫలితంగా, కనుగొనబడిన అలక్ష్యమును సరిదిద్దడానికి వారిలో ఏడుగురు నియమితులయ్యారు (అపొ. 6:5). అపొ. 6:8-7:60 మరియు 8:4-40లో మనము గమనిస్తున్నట్టు, స్తెఫను మరియు ఫిలిప్పు నాయకులై యుండిరి. స్తెఫను, రాజకీయ మరియు మతపరమైన నాయకులుగా సుస్థిరులై యుండిన యూదులకు విద్యుత్ గ్రహణివంటివాడుగా నిలిచాడు. అతడు యేసు కొరకు కలిగియుండిన ఆసక్తి మూలాన తన ప్రాణమునే అర్పించాడు. స్తెఫను మరణము, యెరూషలేములో హింసాత్మక చర్యలు పూర్తి స్థాయిలో చెలరేగుటకు కారణమైనప్పుడు అచ్చట నుండి పారిపోయి వచ్చిన శరణాగతులలో ఫిలిప్పు ఒకడై యుండెను. అతడు ఉత్తర దిశగా పయనించి, సమరయలో ఒక మిషనరీ అయ్యాడు. అటుతరువాత, క్రైస్తవుల సంఖ్య సమరయులలో అత్యధికంగా విస్తరించింది (అపొ. 8:5-25).

హెల్లేనీయులు మరియు సమరయులు సువార్తను అంగీకరించిన మీదట, సువార్త ప్రవాహ ద్వారము అన్యజనుల కొరకు తెరువబడింది. కొర్నేలీ క్రీస్తునంగీకరించుట ఒక ముఖ్యమైన సంఘటన అయ్యింది (అపొ. 10); కాని క్రీస్తునంగీకరించిన అన్యజనులకు, కొర్నేలీ దత్తుచేసుకొనిన నివాసమై యుండిన కైసరయ కేంద్రమై యుండలేదు. ఇతర క్రైస్తవులు ఉత్తర మరియు పశ్చిమ దిశలోని ఫెనీకేయుల పట్టణములైన తూరు మరియు సీదోను పట్టణములకు, మరియు కుప్ర యనే ముఖ్యమైన దీవికి విస్తరించారు. కొలది కాలంలోనే, రోమా సామ్రాజ్యంలో అత్యధిక జనాభాగల కేంద్రములలో ఒకటైన అంతియొకయలో సువార్త విత్తనములు నాటబడినవి. “మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులన బడిరి” అని లూకా గ్రంథస్థం చేశాడు (అపొ. 11:26). అంతియొకయలోని సంఘం ప్రధానంగా అన్యజనుల సమూహము ప్రబలియున్న సంఘంగా ఆరంభమయ్యింది. అంతియొకయ నుండి, సువార్త అనుకొనబడని ప్రదేశాలకు విస్తరించుచుండింది. పౌలు యొక్క మిషనరీ ప్రయాణాలు ఈ పట్టణం నుంచే ప్రారంభం కానుండినవి.

తరుచుగా, వేగవంతమైన మార్పు మరియు ఎదుగుదల వివాదములను రగులబెట్టుతుంటాయి. క్రైస్తవుడై యుండుట, యూదుడై యుండుటకు కేవలము మరొక మార్గమా? అనే ప్రశ్న, సంఘాన్ని ఒక ఊపు ఊపిన మొట్టమొదటి వివాదమై యుండింది. అన్యజనులై యుండి క్రీస్తునంగీకరించినవారు తమ తండ్రుల నుండి స్వాస్థ్యతంగా పొందిన సాంప్రదాయాలకు కట్టుబడి యుండాలని సాంప్రదాయ యూదు క్రైస్తవులలో అనేకులు పట్టుబట్టారు. అయితే పౌలు ఇటువంటి విషయాలను ఏమాత్రమును బోధించలేదు. అపొస్తలుడు గలతీయులకు వ్రాసిన పత్రికలో ఈ విషయమై తానాడిన మాట మీదే నిశ్చలంగా నిలబడ్డాడు. ఈ విషయమై బహిరంగంగా అందరి యెదుట తెలుసుకోడానికి అతడు బర్నబాతో కూడ అంతియొకయ నుండి యెరూషలేమునకు వెళ్లాడు (అపొ. 15:1, 2). అన్యజనులకు అపొస్తలుడై యుండినవాడు యెరూషలేములోని సంఘ నాయకులతో ఎవ్విధంగాను ఘర్షణ పడకూడదని ఆశించుచుండెను, కాని యూదేతరులతో సువార్త పంచుకొను విషయానికి ప్రతి ఒక్కరు సమ్మతించేవరకు అతడు వేచియుండలేకపోయాడు.

యెరూషలేములోని సమావేశం ముగిసిన మీదట, సీలతో కూడ కలిసి, త్వరలోనే తిమోతిని కలుసుకొని (అపొ. 16:1), ప్రాచీన గ్రీకుల మరియు రోమీయుల ప్రపంచానికి ప్రధాన కేంద్రమై యుండిన స్థలానికి బయల్దేరాడు. పరిశుద్ధాత్మ నేతృత్వం ప్రకారం, ఈనాటి టర్కీ దేశం మీదుగా, పశ్చిమాన సుదూరంలో ఉన్న ఆసియా మైనరు వరకు కాలినడకన ప్రయాసపడుతు పయనించి, ఆ తరువాత ఓడలో ఐరోపా చేరుకొన్నాడు (అపొ. 16:10, 11).

కాల గమనంలో, పౌలు మరియు అతనితో కూడ ఉండిన సహచరులు గ్రీసు దేశమందంతటను - ఫిలిప్పీ, థెస్సలొనీకయ, బెరయ, ఏథెన్సు, మరియు కొరింథు, మున్నగు పట్టణాల్లో - అనేక మందిని శిష్యులనుగా సన్నద్ధం చేశారు. రక్షణ, దేవునితో సమాధానం, రాబోవుచున్న లోకంలోని జీవితం, మొదలగు అంశాల గూర్చిన సందేశాని అపొస్తలుడు ఒకప్పుడు అన్యమతస్థులై యుండి తాజాగా క్రీస్తునంగీకరించిన వారి బాధ్యతకు అప్పగించాడు. దేవుడు, నజరేయుడైన యేసు యొక్క మూర్తిమంతములో, మానవుడుగా ప్రత్యక్షమయ్యాడు. యూదు నాయకత్వంతో కుమ్మక్కైన రోమీయుల చేత సిలువ వేయబడిన తరువాత, యేసును దేవుడు మృతులలో నుండి లేపాడు. దేవుడు మానవాళి నిమిత్తం రచించిన విమోచన ప్రణాళిక ప్రకారం యేసు మరణించాడు. మరి ఎవని వలనను రక్షణ కలుగలేదు (అపొ. 4:12). సంఘము రక్షింపబడినవారి శరీరమై యుండెను. యేసు చూపిన మాదిరి జీవిత విధానమును ఆలింగనము చేసుకొనుట, క్రైస్తవుడై యుండుటగా పరిగణింపబడింది. యేసు మానవులమైన మనకు వ్యక్తిగతమైన రక్షణను సమకూర్చుట మాత్రమేగాక, ఆయన తన ప్రజలను - తన సంఘమును, అనగా రక్షింపబడినవారిని - పరిపాలించాడు.

## కొరింథులో సువార్త పరిచయము చేయబడింది

సువార్త, గ్రీకులు మరియు రోమీయులు విస్తరించి యుండిన పలు ప్రదేశాల్లో కొరింథు మరియు ఎఫెస్సు వంటి కేంద్రాల నుండి వ్యాపించడం మొదలయ్యింది. “కొరింథు, యంత్రకారులు లేక, కార్మికులు అతి తక్కువగా తృణీకరింపబడు స్థలమై యున్నదని” క్రీ.పూ. 5వ శతాబ్దంలో, హెరొడొటస్ (Herodotus) రచించాడు.[2] అట్లయినప్పటికిని, ఈ పట్టణములో నుండి పారిశ్రామిక ఎగుమతులు గట్టి ప్రయత్నముతో కొనసాగుచుండినవి. హెరొడొటస్ తరువాతి ఐదు వందల సంవత్సరముల తరువాత, పునఃరుద్ధరింపబడిన కొరింథు పట్టణము రోమీయులకు ఒక గొప్ప వ్యాపార మరియు పరిపాలన కేంద్రమయ్యింది. కొరింథు మరియు ఎఫెస్సు పట్టణములు, గ్రీసు మరియు టర్కీ దేశములకు మధ్య నుండిన మధ్యధరా సముద్రములోని ద్వీపముల గుంపు చేత వేరుచేయబడినవి. ఈ రెండు పట్టణముల నడుమ ప్రయాణములు మరియు వ్యాపార లావాదేవీలు చురుకుగా కొనసాగుచుండినవి. రాత్రివేళల్లో ఈ ద్వీపములలో బస చేస్తూ చేపట్టబడిన కొద్ది రోజుల్లో, ఎఫెస్సులోని ఓడ రేవు మరియు కెంక్రెయలో నున్న ఓడ రేవు మధ్యగల షుమారు 200 మైళ్ల దూరం ప్రయాణం చేయబడింది. కెంక్రెయ నుండి కొరింథు పట్టణములోని ప్రధాన కేంద్రము వరకు

షుమారు నాలుగు మైళ్ల దూరముండింది. కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రిక ద్వారా విదితమగుచున్నట్టుగా, వ్యాపారపరంగా ఈ రెండు పట్టణముల మధ్య దగ్గరి సంబంధముండింది.

పౌలు, కొరింథు పట్టణంలో మొట్టమొదట క్రీ.శ. 49 నాటి శరదృతువులో (ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసములు) కాలుమోపినట్టు తెలుస్తున్నది. పేతురు, పెంతెకొస్తు దినాన ఈ పట్టణంలో ప్రసంగించి అప్పటికి, సుమారు 20 సంవత్సరములు గతించి ఉంటాయి (అపొ. 2వ అధ్యా). అప్పటికే క్రైస్తవ్యం ప్రపంచమతంగా మారుతూ వచ్చుచుండింది. చారిత్రాత్మకమైన దస్తావేజులు ఒకదానితో మరొకటి కలిగియున్న సహసంబంధం ద్వారా, పౌలు కొరింథులో ఉండినప్పటి దాదాపుగా సరైనదైయున్న కాలమును గుర్తించవచ్చు. ఈ అపొస్తలుడు కొరింథు పట్టణమును విడిచి వెళ్లబోతున్నాడనుటకు కొద్ది రోజుల క్రితం, గ్రీసు దేశము యొక్క దక్షిణ భూభాగంలో నుండి రోమా ప్రభుత్వం ఏర్పరచుకొనిన అకయలోని అధిపతి యెదుటికి అతడు కొంచుబోబడ్డాడు.ఆనాటి అధిపతి, సామంత రాజు యొక్క గౌరవదాలో నియమింపబడిన గల్లియోయై యుండెను.

రోమా సామంత రాజు శక్తిమంతమైనవాడై యుండెను. అతడు సాధారణంగా ప్రాముఖ్యమైన రోమా కుటుంబమునకు చెందినవాడై యుండెను. అతడు "అధిపతి పక్షాన" బాధ్యతలు చేపట్టుచుండెను. రోమాలో ప్రజాప్రభుత్వ పరిపాలనా విధానం కొనసాగుచుండిన రోజుల్లో, సామంత రాజు, ఆ పట్టణమునకు ముఖ్య పరిపాలనా అధికారియై అయియుండెను. రోమా పట్టణము మరియు సంబంధిత భూభాగాలు సామ్రాట్టు చేత, అనగా, ఆగస్టస్ మొదలుకొని[3] తదనంతరము ఏలుబడి తరువాత, అతడు హత్తుకొనియుండిన ప్రాచీన రోమా సాంప్రదాయముల నవకల్పనను నిర్వహించడానికి అనుకూలంగా ఉండునట్లు, సామ్రాట్టు క్రమము తప్పక తనను తాను సామంత రాజుగా ఎన్నుకొనుచుండెను. అకయలో లేదా సామ్రాజ్యంలో మరొక చోట ఉండిన సామంత పాలకుడు, సామాన్యంగా రోమా పట్టణంలోని పాలక సభ చేత, ఒక సంవత్సర కాలవ్యవధి నిమిత్తము నియామకము చేయబడ్డాడు. ఈ సమయంలో, అతడు కార్యనిర్వాహక, న్యాయవిచారణ సంబంధమైన, మరియు శాసన సంబంధమైన అధికారాలను ప్రయోగించుచుండెను. సామంత పాలకుడు నోరు తెరచి మాటలాడుతున్నాడంటే, అది రోమా పట్టణంలోని ప్రభుత్వ స్వరమై యుండింది.

గల్లియో మరియు సెర్గి పౌలు (అపొ. 13:7; 18:12) - వారి పేరుతోసహా, క్రొత్త నిబంధనలో ఈ ఇరువురు సామంత పాలకులు మాత్రమే పేర్కొనబడి యున్నారు. "పౌలూస్" అనే పేరు, కొద్ది మార్పులతో, శిలాదులపై వ్రాయబడిన వ్రాతలు మరియు సాహిత్య సంబంధమైన దస్తావేజులలో నిలిచిపోయాయి. ఇలా శిలాదులపై చెక్కబడిన అనేక పేర్లు ఆగ్నేయ దిశలో నున్న ఆసియా మైనరులో నుండి తీసికొనబడినవి. సెర్గి పౌలు శక్తిమంతమైన రోమా అధికారియై యుండి, అతడుండిన ప్రపంచంలో అతిగొప్పగా గౌరవిపంపబడ్డాడు. కాని ప్రాచీన ప్రపంచానికి సంబంధించిన దస్తావేజులు సెర్గి పౌలు కంటె గల్లియో గూర్చి మరి ఎక్కువైన నిర్దుష్ట సమాచారమును సమకూర్చుతున్నవి.[4] అకయలో ఉండిన ప్రభుత్వాధికారి, వాస్తవికంగా స్తోయికులలో గొప్ప తత్త్వవేత్తయై

యుండి, నీరో చక్రవర్తి అధికారియై యుండిన రోజుల్లో (క్రీ.శ. 54-68) రోమా సామ్రాజ్యమును కొంత కాలము ఏలిన సెనెక యొక్క సూరుడై యుండెను. సెనెక చేసిన రచనలలో గల్లియో గూర్చిన ప్రస్తావనలున్నాయి. ఈ తత్త్వవేత్త క్రీ.శ. 65లో నీరో చక్రవర్తికి అయిష్టుడైనప్పుడు, అతడు మరియు అతని సోదరుడు గల్లియో ఆత్మహత్య చేసుకొనునట్లు బలవంతము చేయబడ్డారు.

ఈ మొదటి శతాబ్దములో, హెల్లేనీయుల ప్రపంచంలో పూజింపబడిన ప్రాచీన స్థలమైన డెల్ఫీలో గ్రీకులు పరిపాలించుచుండిన ప్రపంచంలోని పరిపాలనా సంబంధమైన ప్రాముఖ్యమైన నియామకములను గ్రంథస్థం చేయడం, రోమీయులకు అదొక సామాన్య వాడుకయై యుండింది. డెల్ఫీ, కొరింథీ సముద్ర అగాధమునకు ఉత్తర దిక్కున, కొరింథునకు పశ్చిమ వాయవ్యమున సుమారు 70 మైళ్ల దూరంలో ఉండింది. 1900 సం||పు తొలి రోజుల్లో, డెల్ఫీలో వుండిన పురావస్తు శాస్త్రవేత్తలు, చక్రవర్తియైన కౌదియ పరిపాలనలో (క్రీ.శ. 41-54) గల్లియో అకయకు నిర్దిష్టమైన కాలము వరకు సామంతరాజుగా ఉండిన తేదీనాటి శిలాశాసనముల ముక్కలు కనుగొన్నారు. కొరింథు పట్టణము అకయను పరిపాలించడానికి రోమీయులకు కేంద్రమై యుండినందువలన, గల్లియో కొరింథునకు ప్రభుత్వాధిపతిగా ఉండిన కాలము గూర్చి చరిత్రకారులు గట్టి ఆత్మవిశ్వాసంగలవారై యున్నారు. క్రీ.శ. 51 నాటి వసంత ఋతువులో గల్లియో తన నిర్దిష్టమైన సంవత్సర కాలపు ప్రభుత్వాధికారిగా నియమితుడయ్యాడు. గల్లియో, కొరింథు పట్టణమునకు సంబంధించిన రంగం లోనికి పౌలు ఆ పట్టణమును విడిచిపెట్టి వెళ్లిన (అపొ. 18:18) ఒకటి లేదా రెండు మాసముల ముందుగా ప్రవేశించాడను ఊహాగానాల ఆధారంగా, అపొస్తలుడు ఈ పట్టణంలో ఉండిన కాలము గూర్చి చరిత్రకారులు దాదాపుగా దృఢనిశ్చయముగలవారై యుండవచ్చు.

కొరింథునకు పయనించక మునుపు, అపొస్తలుడు తానే ఏథెన్సు పట్టణంలో అనేక మాసములు క్రీస్తును ప్రకటించాడు. గ్రీకు మరియు రోమీయుల పాండిత్యపు పూజనీయమైన కేంద్రంలో అపొస్తలుడు అతి తక్కువగా సఫలీకృతుడైనట్లు అర్థమవుతున్నది (అపొ. 17:34). అప్పటికి సీల మరియు తిమోతి యింకా మాసిదోనియలోనే ఉండిరి. వారు అతనిని కలుసుకొనవలెనని అతడెంతో ఆశతో వారి రాక కొరకు ఎదురుచూచుచుండెను, కాని అది జరుగలేదు. పౌలు కొరింథు పట్టణంలో ప్రవేశించినప్పుడు, తనతో కూడ తన సహచరులెవరును లేరు. ఆ సమయంలో పౌలు ఎంతో అధైర్యకరమైన మనోగతములో ఉన్నట్టు సూచింపబడుతున్నది (1 కొరింథీ. 2:3). అతడు ఒంటరిగా పయనించి యుండవచ్చునని భావింపబడుతున్నది. సహచరులెవరును లేకుండా ఒంటరిగా భూమార్గంలో ప్రయాణం చేసేవారెవరైనా, తమ్మును తాము ప్రమాదకరమైన పరిస్థితుల్లోనికి పడవేసుకొను చుండిరనే చెప్పుకొనవచ్చు.

ఏథెన్సు నుండి కొరింథువరకు కొనసాగిన ప్రయాణం రెండు ఎంపికలను వారి ముందుంచినది. భూప్రదేశ మార్గంలో పయనించినట్లయితే ఐదు రోజుల సమయం అవసరమవుతుంది. బాట కష్టతరమైన భూభాగం గుండా వెళ్లుచుండింది. సముద్ర మార్గంలో వెళ్లామనుకొంటే, అది చాలా ఖరీదుతో కూడిన విషయమే కాని ఒక్క రోజులో చేరిపోవచ్చు. సుదూర ప్రయాణాలు అపొస్తలుడు కాలినడకన కొనసాగించుటకు

అలవాటుపడిపోయాడు. భూమార్గం గుండా పయనించినట్లయితే, అతడు ఏథెన్సు యొక్క పశ్చిమ దిశగా, పంట ఫలాల దేవత మరియు "Core" or "Persephone"[5] అని ప్రత్యామ్నాయంగా సంబోధింపబడిన మరొక దేవతకు తల్లి అని పరిగణింపబడిన దేవతయైన దేమేత్రికి అంకితము చేయబడిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేవాలయముండిన ఎల్యూసిస్ పట్టణమును దాటి వెళ్లేవాడే. సాంప్రదాయికమైన ఆచారకర్మకాండలతో ఎల్యూసినియకు సంబంధించిన మర్మములలో చేర్చబడుటకు చక్రవర్తులు మరియు రాజులు అచ్చటికి వెళ్లుచుండిరి. అపొస్తలుడు తన ప్రయాణమును కొనసాగించుచుండగా, అతని ఎడమవైపున సలామీ అనే దీవిని చూడగలడు. పౌలు ప్రయాణమునకు సుమారు 500 సంవత్సర ములకు మునుపు, ఏథెన్సు పట్టణ వాసులు, పారసీక దేశ రాజైన అహష్వేరోషుతో సలుపుచుండిన యుద్ధ సమయంలో అతని సైన్యమునకు వ్యతిరేకంగా గ్రీకు పట్టణముల సంకీర్ణ కూటమికి ఆధిపత్యం వహించారు. ఈ పోరాటం, సలామీ దీవిని ఉత్తరమున ప్రధాన భూభాగము నుండి వేరుచేసిన ఇరుకైన జలసంధిలో కొనసాగినది. శత్రుసైన్యం వారి కంటె అధికులై యుండినప్పటికిని, గ్రీకులు గెలువగలిగారు మరియు తమ స్వదేశాన్ని స్వతంత్ర దేశంగా కాపాడుకొన్నారు. చరిత్రలోని ఈ ఘట్టమును వారు ఎన్నటికిని మరువలేదు.

అపొస్తలుడు తన ప్రయాణమును కొనసాగిస్తున్నాడు. ఇట్టి తరుణంలో అతని ప్రయాణం దక్షిణ దిశగా వెళ్లడము మొదలైనప్పుడు, తన కుడి వైపున దేమేత్రి యొక్క ప్రఖ్యాతిగాంచిన రెండు దేవాలయములుండిన మెగారా అనే పట్టణమును అతడు చూచియుంటాడు. అపొస్తలుడు కొరింథు భూసంధికి సమీపమునగల కొండలను దాటి వెళ్తుండగా, త్వరలోనే ఈ భూప్రదేశ మార్గం ఎత్తు తీవ్రంగా పెరిగిపోతుంది. కొరింథునకు తూర్పున ఓడరేవుండిన పట్టణమైన కెంక్రియకు చేరుకొనక మునుపు, ప్రపంచంలోనే అత్యంత ఆశ్చర్యజనకమైన కొన్ని దృశ్యములను చూచి అపొస్తలుడు కచ్చితంగా అబ్బురపడియుంటాడు. అక్కడ నుండి అతడు కొరింథు పట్టణ భూసంధిని ఆధారం చేసుకొని పేరుపెట్టబడిన మరియు Poseidon అనే గ్రీకు సముద్ర దేవతకు అంకితము చేయబడిన క్రీడలు (Isthmian Games) చోటుచేసుకొనుచుండిన స్థలమును దాటి వెళ్లియుంటాడు. ఒలింపిక్ క్రీడల పురాతనత్వం వాటిలో కొరవడింది. అయితే ఒలింపియ, Peloponnesus అనే చోటికి పశ్చిమాన చాలా దూరంలో ఉండింది. దీనికి తారతమ్యంగా, Isthmia అనే చోటు గ్రీకు భాష మాటలాడబడుచుండిన ప్రపంచంలోని ప్రధాన కేంద్రంలో ఉండింది. గనుక ప్రతి రెండు సంవత్సరములకొక పర్యాయం నిర్వహింపబడుచుండిన క్రీడలకు ప్రజలకు తండోపతండలుగా సమావేశమగుచుండిరి. ప్రాచీన కాలంనాటి ప్రయాణీకులు Isthmiaలో నున్న Poseidon దేవత యొక్క దేవాలయ వైభవాన్ని ఒలింపియలోనున్న Zeus యొక్క దేవాలయ వైభవంతో పోల్చుకొను చుండిరి. అన్య మత విధానము యొక్క వీరునికి సంబంధించిన పుణ్యక్షేత్రమైన Palaemon, Poseidon దేవత యొక్క దేవాలయ మునకు సమీపాన ఉండింది. అతడు కదలి వెళ్లుచుండిన ప్రతి చోట కనిపించుచుండిన విగ్రహారాధనా నిదర్శనములను చూచి అపొస్తలుడు కంపించియుంటాడు. దేశంలోని ఏ మూలకు వెళ్లినా, ప్రతి భాగం దేవతల విగ్రహములతో నిండియుండింది.

# పొలెరిగిన పట్టణం

Isthmiaలోని Poseidon దేవత యొక్క దేవాలయము నుండి కొరింథు పట్టణము వరకు గల కొన్ని మైళ్ల దూరం కాలినడకన పయనించిన పౌలు వడదెబ్బకు గురైయుంటాడు. వేసవికాలంలో ఆకాశం మేఘావృతమై యుండదు; గనుక ఎండ తగులకుండా కప్పుకొనబడని చర్మమును ఆ ఎండ కాల్చివేస్తుంది. గ్రీకులు తమ గతమును పునఃనిర్మించుకొనగలిగినంత వరకు గ్రీకు మరియు టర్కీ దేశములకు మధ్య నున్న సముద్రమును (Aegean) ఇటలీ దేశ దీవులకును బాల్కను దీవులకును మధ్య నున్న సముద్రము (Adriatic seas) నుండి వేరుచేసిన భూసంధిపై ఒక పట్టణం ఉండినది. గ్రీకు భాష కంటె ఎన్నో యేళ్లు ముందుగా ఉండిన భాషకు, "కొరింథు" అను పేరే సాక్ష్యమై యున్నది. వ్యాపార మార్గములు భూసంధిని మరియు వ్యాపార లావాదేవీల విషయంలో పెత్తనం చెలాయించుచుండిన పట్టణము నిండా విస్తరించి యుండినవి. కొరింథు పట్టణము యొక్క అధికారము మరియు ప్రఖ్యాతికి భౌగోళికము సానుకూల హేతువయ్యింది. ఉత్తర మరియు దక్షిణ దిశలలో సాగుచుండిన భూమార్గ రాకపోకలు దాని సరిహద్దు గుండా సాగుచుండినవి. తూర్పు మరియు పడమర దిశలలో సముద్రము గుండా సాగుచుండిన రాకపోకలు దాని ఓడరేవుల ద్వారా కొనసాగుచుండినవి. కెంక్రియ, తూర్పున ఉండిన ఓడరేవు. పశ్చిమాన, Lechaeum ఓడరేవై యుండింది. అత్యంత ఇరుకుగా ఉండిన భూసంధిలో, కొరింథు పట్టణ ఉత్తర భాగంలోను మరియు దాని పైవిచారణలో నున్న చోట్లలోను, Diolcos అని పిలువబడిన ఒక ఇనుప అడ్డు కమ్మీలుండిన రోడ్డు ఉండింది. దాని మీద, షుమారు నాలుగు మైళ్ల వరకు గల భూమార్గంలో, సరుకులు మరియు చిన్న ఓడలు రవాణా చేయబడినవి.

ప్రాచీన పట్టణమైన కొరింథు, డోరియనుల (గ్రీకు పురాణగాథల్లోని హెల్లేనీయులు) దాడికి మునుపే షుమారు క్రీ.పూ. 1000 కాలంలో, దావీదు మరియు సొలమోను యొక్క సమకాలీనమైన కాలములో ఉండింది. గ్రీకుల దేవాలయముల విషయంలో ప్రయోగింపబడిన భవన నిర్మాణ శాస్త్ర సంబంధమైన మూడు ఆదేశాల్లో, డోరియనుల మరియు కొరింథు పట్టణ ధోరణులు ఆరంభమయ్యింది, ఈ పట్టణంలోనే. **గ్రీకుల** పెత్తనమునకు సంబంధించిన ఆదర్శప్రాయమైన కాలం, కొరింథు పట్టణంలో ఆరంభమయ్యింది. కొరింథు పట్టణ కుమ్మరి పరిశ్రమ వ్యాపారస్థులు, మధ్యధరా ప్రాంతమందంతటను ఆ యా వస్తువుల వ్యాపారమునకు మార్గమును సుగమం చేశారు. పౌలు ఈ పట్టణమునకు రాక మునుపటి 500 సంవత్సరముల సమయంలో, సమగ్రమైన ప్రజాపరిపాలన కొనసాగుచుండిన ఏథెన్సు పట్టణము, నిరంకుశ ప్రభువుల చేత లేదా అల్పజనాధిపత్యము చేత పరిపాలింపబడుచుండిన కొరింథు పట్టణము, తీక్ష్ణమైన ప్రత్యర్థులైన పట్టణములై యుండినవి. క్రీ.పూ. 5వ శతాబ్దంలో, యుద్ధంలో ఓడిపోవుచుండిన గ్రీకులు గద్దె దింపబడినప్పుడు, కొరింథు పట్టణము కీలకాంశమై యుండింది. Peloponnesian యుద్ధం, కొరింథు పట్టణము మరియు దానికి సంబంధించిన చిన్న వలసరాజ్యములలో ఒకదానికి మధ్య ఏర్పడిన సంఘర్షణతో మొదలయ్యింది. ఏథెన్సు పట్టణము మరియు స్పార్టా పట్టణము వారి వారి సంకీర్ణ

సైన్యములను సమకూర్చుకొనుచుండిన తరుణంలో, కొరింథు పట్టణము స్పార్టా పట్టణమునకు ముఖ్యమైన మిత్ర పక్షమయ్యింది.

పౌలు ఈ పట్టణమును సందర్శించు వరకు గడచిన 300 సం||ల కాలములో, గ్రీకు సంస్కృతికి కొరింథు పట్టణము అందజేసిన తోడ్పాటు ఎంత గొప్పగా మహిమాన్వితమైనదై యుండిందో, అంత ఎక్కువ కళంకముతో కూడిన అప్రతిష్ఠపాలయ్యింది. ప్రాచీన ప్రజలు, "ఐశ్వర్యవంతురాలైన కొరింథు" గూర్చి రచనలు చేశారు. ఈ పట్టణం, కథల రూపంలో ప్రసిద్ధంగా చెప్పుకొనబడిన సౌభాగ్యసమృద్ధిని అనేక శతాబ్దాలు అనుభవించింది; కాని, ఈ పట్టణానికి పౌలు చేరుకొన్నప్పుడు, వీధులు, అంగళ్లు, మరియు పుణ్యక్షేత్రాలు మున్నగునవన్నియు పునఃరుద్ధరింప బడిన ఒక నూతన రూపమును సంతరించుకొన్నాయి. సంశ్లిష్టమైన పరిస్థితులనుబట్టి, క్రీ.పూ. రెండవ శతాబ్దంలో, రోమా పట్టణం గ్రీసు పట్టణములోని ద్వీపకల్పముగా చేరిపోయింది. కొన్ని యుద్ధములు కొనసాగిన తదనంతరము, రోమా పట్టణం మాసిదోనియను అనుసంధించుకొని దానిని ఒక రాష్ట్రంగా పరిపాలించింది. అట్లయినప్పటికిని, గ్రీసు దేశం రోమీయుల దురాక్రమణను ఎదిరించింది. ద్వీపకల్పము యొక్క దక్షిణ భాగాన, బలహీనమైన స్వతంత్రమును సాధించుకోడానికి సంకీర్ణ సైన్యబలగమునకు కొరింథు పట్టణం నాయకత్వం వహించింది. అయితే తన మిత్రపక్షములతోసహా, రోమీయుల సైనిక పటాలములకు కొరింథు పట్టణం సాటికాలేకపోయింది. క్రీ.పూ. 146లో, మమ్మియస్ అను రోమా సైనికాధికారి వారిని ఓడించి తుత్తునియలుగా చేశాడు. కొరింథు పట్టణం రోమీయులను ఎదిరించుచుండినందు వలన, ఈ సైనికాధికారి "నేనేంచేయగలనో మీకు చూపిస్తానన్నట్టుగా, కొరింథు పట్టణాన్ని నేలమట్టం చేసి చూపించాడు." ప్రఖ్యాతిగాంచిన దక్షిణ గ్రీసులోని కొరింథు భూసంధికి సంబంధించిన క్రీడల యొక్క పైవిచారణ బాధ్యత, కొరింథునకు పశ్చిమాన పొరుగుననున్న సిసియోన్ పట్టణమునకు అప్పజెప్పబడింది. వంద సంవత్సరముల వరకు, కొరింథు పట్టణంలో వలసవచ్చి స్థిరనివాసమేర్పరచుకొనినవారు మాత్రమే ఉండిరి. ఒకనాడు అహంకారంతో అతిశయించుచుండిన పట్టణం, గ్రీకు ప్రపంచానికి ఆణిముత్యం వలె ఉండినది, రోమీయుల చేత సమూలంగా నేలమట్టం చేయబడినందు వలన అది నక్కలకు మరియు అడవి కుక్కలకు ఉనికిపట్టుగా మారిపోయింది.

ఆ రోజుల్లో అత్యధికంగా వన్నెకెక్కి, నిశ్చయంగా ప్రజల చేత సన్మానింపబడుచుండినవారిలో ఒకడైన, జూలియస్ సీజర్ చొరవచేసుకొనుటనుబట్టి కొరింథు పట్టణంలో ఉజ్జీవం పునః స్థాపితమయ్యింది. ఈ జలసంధి యొక్క వ్యూహాత్మకమైన ప్రాముఖ్యతను కైసరు గుర్తించాడు. క్రీ.పూ. 44లో అతడు మరణించక మునుపు, భూమి లేకుండిన స్థిరనివాసులు మరియు రోమా ప్రభుత్వాధికారం నుండి స్వతంత్రులైనవారు, ఉత్తర ఆఫ్రికాలోని కార్తేజ్ పట్టణ శిథిలాల్లోను కొరింథులోను రోమీయ వలస రాజ్యాలను స్థాపించుట కొరకు అవసరమైన ఏర్పాట్లు చేశాడు. జలసంధిలో ఉంటూ కీర్తిబడసిన పట్టణం ల్యాటిన్ భాష మాటలాడుచుండినవారితో తిరిగి ఆవిర్భవించింది. ఈ పట్టణంలోని సంస్థలు, ప్రభుత్వ కట్టడములు, పన్ను చెల్లింపబడుచుండిన పద్ధతి, మరియు మతములు, ఇవన్నీ రోమీయుల నమూనాలపై ఆధారపడినవై యుండినవి.

పురావస్తు శాస్త్రవేత్తల చేత కనుగొనబడిన మొదటి శతాబ్దమునాటి శిలాశాసనములు బ్రహ్మాండముగా ల్యాటిన్ సంస్కృతి సూచించునవై యుండినవి.[6] పౌలు ఆ పట్టణంలోనికి యుద్ధ ప్రాతిపదికన నడచివెళ్లినప్పుడు, వీధుల్లో అంగళ్లు పెట్టుకొని తమ వస్తువులను అమ్ముకొనుచుండినవారు మరియు స్థానిక నివాసులు ల్యాటిన్ భాష మాటలాడటం వినియుంటాడు. గ్రీకు ప్రపంచంలోని ఒక పట్టణ వీధుల్లో రోమా ప్రభుత్వ అధికారిక భాష మాటలాడబడుచుండుట పౌలు వినడం, ఇదే మొదటిసారి అయియుండదు. క్రొత్త నిబంధనలో, ఫిలిప్పీ పట్టణము మాత్రమే వలస రాజ్యము యొక్క హోదా ప్రత్యేకంగా కల్పింపబడిన పట్టణమై యుండగా (అపొ. 16:12), ఇతర వలస రాజ్యములు కూడ ఉండినవి. పిసిదియకు సమీపాన ఉన్న అంతియొకయ ఒక వలసరాజ్యమై యుండింది. అలాగే, లుస్త్ర కూడ. ఇటువంటి పట్టణాల్లో, ల్యాటిన్ భాష మాటలాడబడుట సర్వసామాన్యమైన సంగతై యుంటుంది.

పౌలు ప్రవేశించిన కొరింథు పట్టణం చాలా వరకు ఒక నూతన పట్టణమై యుండింది, కాని అకయకు సంబంధించిన రోమా ప్రభుత్వ రాష్ట్రంలో దాని ప్రాముఖ్యతను అది అదివరకే పొందినది. ఇరుగుపొరుగున ఉంటూ ఈశాన్య దిశలో విరోధియై యుండిన ఏథెన్సు పట్టణం, ప్రసిద్ధికెక్కిన పాండిత్య కేంద్రముగా కొనసాగుచుండింది. ఆ పట్టణము యొక్క చరిత్ర మహిమాన్వితమైనదై యుండింది; కాని రాజకీయంగాను మరియు ఆర్థికంగాను, ఏథెన్సు పట్టణం కొరింథు పట్టణమునకు సాటియైనదిగా నిలువలేకపోయింది.

కొరింథు పట్టణంలో - లేదా, ఆ మాటకొస్తే, గ్రీకులు మరియు రోమీయులు నివసించుచుండిన ఇతరమైన ఏ పట్టణంలోనైనా - నివసించుచుండిన ప్రజల సంఖ్యను లెక్కించడం చెప్పుకోదగినంతగా కష్టతరమై యుండింది. ఆదర్శప్రాయమైన పండితులు అత్యధికంగా అక్రమంగా ఉండిన వివిధములైన అంచనాలను తెలుపుచుండిరి. ఇంచుమించుగా అనిశ్చితమైన సమాచారముపై ఆధారపడిన ఊహాగానాల సముదాయం, కొరింథు మరియు దాని చుట్టుప్రక్కల ఉండిన ప్రాంతంలోని ("ది కొరింథియ"లోని) జనాభాను ఇంచుమించు 100,000 మరియు 125,000కు మధ్య సూచించుచుండింది.[7]

ఐశ్వర్యవంతులైన కొరింథు పట్టణ వాస్తవ్యులలో, వర్తకులు, భూస్వాములు, మరియు ప్రభుత్వ అధికారులుండిరి. తమ బ్రతుకు తెరువు కోసం తండోపతండలుగా పోగైన శ్రామికులు, బానిసలు, మరియు ఊరూర తిరిగెడు ఉపాధ్యాయులు, వీరిలో దేశదిమ్మరులను మించిన హోదాకు తక్కువైనవారు కూడ కొందరుండిరి.

అనేక సందర్భాల్లో, రోమా ప్రపంచంలోని ఏ పట్టణములోనైనను బానిసయై యుండుట గూర్చిన భద్రత, ఆకలితో అలమటించకుండా ఉండుటకు కొన్ని గంటల సేపు కష్టించి పనిచేయుట కంటె, దానికి బదులుగా బిచ్చమెత్తుకొనుటలో ఉండింది. స్థానిక కొరింథు పట్టణ వాస్తవ్యులలో అనేకులు బానిసలై యుందురు. బానిసత్వం, క్రైస్తవ విశ్వాసులకు అసంగతముగా ఉండిన అభ్యాములకు దోహదపడింది. బానిసలు వివాహమాడుట చట్టరీత్యా, విరుద్ధమైన విషయమై యుండింది. ఎప్పుడైనాగాని ఒక బానిస న్యాయస్థానంలో నిలబడి సాక్ష్యము చెప్పవలసి యున్నట్లయితే, వారు

హింసింపబడుట సామాన్య సంగతై యుండింది. బానిసలైన ఆడవారందరు, వారు పుష్పవతులైనా లేదా అంతకు తక్కువైన వయస్కులైనా, వారు - మొత్తానికే - వారి సొంతదారుల సొత్తైయుండిరి. ఇళ్లలో పనిచేసే అక్షరాస్యులైన లేదా విద్యావంతులైన బానిసలు కొంత మేరకు భరించదగ్గ జీవితం జీవించుచుండిరి; ఇతరులు గనుల్లోను మరియు కర్మాగారములలోను పనులు చేస్తూ, శ్రమిస్తూ, శారీరకంగా క్షీణించిపోతూ, సమయము సమీపింపక మునుపే తమ ప్రాణాలు కోల్పోవుచుండిరి. వారి స్థానంలో మరొకరిని తెచ్చుకొనడం, వ్యాపార లావాదేవీలతో కూడినదై యుండింది.

సౌభాగ్య సమృద్ధి మరియు నలుగగొట్టుచుండిన పేదరికమును గూర్చిన నిదర్శనమును పౌలు గమనించి యుంటాడు. అడవి కుక్కలు సందుల్లో, గొందుల్లో విచ్చలవిడిగా విహరించుచుండినవి. సంత వీధుల్లోనికి బండ్ల మీద తమ ఉత్పత్తులను తీసికొని వచ్చుచుండిన వ్యవసాయదారులు లాభసాటి అంగళ్ల కోసం పోటీపడుచుండిరి. వర్తకులైనవారు మట్టి కుండలను, పాదరక్షలను, మరియు ఆహార పదార్థములను ప్రజల సందర్శనార్థమై ప్రదర్శించుచుండిరి. వారి తలల మీద నీటి కుండలను మోసికొని వెళ్లుచుండిన స్త్రీలు పాల రాళ్లతో అలంకరింపబడిన ప్రఖ్యాతిగాంచిన Peirene ఊట ఉండిన ఆవరణములలోనికి వచ్చుచు పోవుచు నుండిరి. నిరాశతో కూడిన తెగింపుగల బిచ్చగాళ్లు నిర్దిష్టమైన ఉద్దేశం గాని, లేదా వెళ్లాల్సిన దిశ గాని లేకుండానే ఎటుతోచక క్రింద పడియుండు రొట్టె ముక్కల కొరకు వెదకుచూ తిరుగులాడుచుండిరి. క్రొత్త దృశ్యాలు మరియు వినసొంపైన కేకలు పౌలు ఇంద్రియములకు పండుగచేసి యుండవచ్చు. అతడు సమావేశమై యుండిన ప్రజా సమూహమునకు క్రీస్తును పరిచయము చేయడానికి వచ్చాడు.

కొరింథు పట్టణము వ్యాపారానికి సముచితంగా సరిపడు సరైన స్థలంలో ఉండుట మాత్రమే కాదు, గాని దాని చుట్టూర ఉండిన మైదానాలు వైవిధ్యమైన మరియు సంపన్నమైన వ్యవసాయానికి సానుకూలమై యుండినవి. ఆ ప్రాంతంలో అనేక చెలమలుండినవి. పట్టణంలో చేయబడుచుండిన సాగుబడి ఆంగ్ల భాషపై చెరగని ముద్రవేసింది, ఉదా|| అక్షరాలా ఒక విధమైన ఎండు ద్రాక్షాపండ్లు (currant berries) "కొరింథు పట్టణ ద్రాక్షాపండ్లే" (grapes of Corinth) యున్నవి.

వాస్తవానికి కొరింథు పట్టణమే గొప్ప పర్వత పంక్తుల పైకి కొనిపోవు ఏటవాలుగా ఉండిన మైదానములలో నిర్మింపబడింది. ఏథెన్సు మరియు ఇతర పట్టణములకు, ఒక్కొక్క దానికి, పట్టణమును ప్రతిరక్షించువారు దురాక్రమణదారులను అంతిమంగా తెగింపుతో ఎదిరించడానికి ప్రయోజనపడిన "ఉన్నతమైన పట్టణము," అనగా ఒక కోటగోడ, అనగా బలమైన దుర్గముగా నిర్మింపబడిన ఒక కేంద్రం ఉండినది. కొరింథు పట్టణమునకు, నగరానికి రక్షణగా ఉండునట్లు పట్టణము కంటె ఎత్తైన స్థలములో నిర్మింపబడిన కోటగోడ అనగా, ఒక బలమైన దుర్గముగల కొరింథు - "ఉన్నతమైన కొరింథు" ఉండింది; కాని అది పట్టణమునకు ప్రధాన కేంద్రము నుండి ఉండిన పర్వత పంక్తి యొక్క దూరము మరియు దాని కేవలమైన పరిమాణము ఈ పట్టణమునకు శత్రువుల నుండి ఆశింపబడినంతటి కాపుదలను ఇయ్యలేదు. పట్టణమునకు సమీపమున ఉండిన పర్వత పంక్తి దానిని ప్రతిరక్షించు కోటగోడగా ఉండుట కంటె

ఎక్కువగా ఒక వ్యాపార చిహ్నంగా నిలిచియుండినది.

## కొరింథు పట్టణంలోని ఆ యా మతములు

పౌలు కొరింథు పట్టణంలో ప్రవేశించిన నాటికి పురాతనమైన కొరింథు పట్టణములోని అన్యమతములు యింకా హరించుకపోలేదు. స్వాధికారపూర్వకంగా పలుకబడుచుండిన ప్రగల్భాలకు పరస్పరం విరుద్ధంగా, అన్యమతారాధన స్థానంలోనే క్రైస్తవ్యము అతి సులభంగా ప్రవేశపెట్టబడునట్లు, అది తనంతట తానుగా అంతమొంది, ఇతోధికంగా క్షీణించిపోవుచుండిన మతమై యుండినదని మొదటి శతాబ్దమునాటి పురావస్తుశాస్త్రమునకు సంబంధించిన రికార్డులు గాని, సరికదా, సాహిత్యమునకు సంబంధించిన రికార్డులు గాని సూచించలేదు. ఆలయములు నిర్మింపబడుట ఒక మతము యొక్క ప్రాధాన్యతకు చాలీచాలని సూచనయై యుండవచ్చు, కాని ప్రజలు వారి మతపరమైన సాంప్రదాయాలను గౌరవించారని ఇట్టి ఆలయ నిర్మాణ పథకముల కోసం అంచనాలు వేయబడిన మొత్తం ఖర్చులు కొంత మేరకు సూచిస్తున్నాయి. మొదటి శతాబ్దం నాటి గ్రీకు ప్రపంచంలో, ప్రత్యేకించి కొరింథు పట్టణంలో, దేవతల పేరిట ఆలయములను నిర్మించడము బాగా అభివృద్ధిచెందినది. మతాచార్యులు వారి విధులను నిర్వహించారు. దేవతల దీవెనలను ఆమంత్రణము చేసిన తరువాతే, క్రీడలు మరియు ఇతర ప్రజానీకమైన పర్వదినాలు వేడుకలుగా చేసుకొనబడినవి. జంతువులు బల్యర్పణలుగా వధింపబడినవి. రోమీయుల మరియు గ్రీకుల దేవతలు కొరింథు పట్టణంలో అంతర్లీనమైన కచ్చితమైన తేదీని అంచనావేయడం కష్టమే, కాని బడులకు వెళ్లుచుండిన ఐశ్వర్యవంతుల పిల్లలు గ్రీకు మరియు రోమా ప్రపంచమందుండిన సంపన్నమైన పౌరాణిక కథలను నేర్చుకొని యుందురనేది కొంత మేరకు నిశ్చయమే.

పౌలు, కొరింథు పట్టణ ప్రధాన కూడలిలో కాలుమోపినప్పుడు, అతని కంటికి కనబడుచుండిన దృశ్యమంతటిని మించి ప్రధానంగా, ఎత్తైన ప్రదేశంలో నిర్మింపబడిన ఒక ఆలయము అతని కంటబడి యుంటుంది. దాని స్తంభాలు, నేడు అమలులోలేని పురాతనమైనవై, సూక్ష్మరంధ్రములు కలిగియుండి స్థానికంగా అందుబాటులో ఉండిన (*poros*) శిలలో నుండి ఏకశిలా స్తంభములుగా రూపొందింపబడినవి. కొరింథు ఆలయాల్లో చలువరాయి లేకుండినది. ఆలయ నిర్మాణ పనుల్లో గ్రీకు దేశాల్లో ఒకటైన డోరిక్ దేశ నమూనా అనుసరింపబడింది. వాటి మీద నున్న రాళ్లకు బలైమన ఆధారంగా ఉండునట్లు, దాని స్తంభాలు చతికిలబడి కూర్చున్నట్టుగాను, దళసరియైనవిగాను ఉండినవి. లూసియస్ మమ్మియస్ చేత సమూలంగా నాశనము చేయబడి శిథిలాలుగా మిగిలిపోయిన కొరింథు పట్టణం, ఈ ఆలయం పౌలు దినములలో సహితం ఒక ప్రాచీన కట్టడముగా నిలిచియుండింది. ఈనాడు ఇది గ్రీసు దేశంలో అత్యంత ప్రాచీనమైన ఆలయమై యున్నది. ఈ ఆలయమును గ్రీకులు అపొల్లో దేవతను గౌరవిస్తూ నిర్మించారనేది ఉత్తమమైన అంచనాయై యున్నది, కాని ఈ ఆలయము కట్టబడునట్లు ఏ దేవత ప్రేరేపించినదో నిశ్చయంగా తెలియదు. అపొల్లో దేవత, రోమీయులు మరియు గ్రీకుల చేత పూజింపబడుచుండినది, గనుక కొరింథు పట్టణంలో స్థానికంగా

నివసించుచుండిన రోమీయులు రోమా పట్టణం నుండి స్థిరనివాసులను తెచ్చినప్పుడు, తమ బల్యర్పణలు అర్పిస్తూ, వీణ వంటి దేవత వాయిద్యమును మరియు వాక్కులను సేవించుటకు మతాచార్యులను నియమించడం కొనసాగించి యుండవచ్చు.

కామోద్దీపన దేవత Aphroditeను ఆరాధించుచుండిన అన్య మతస్థులు, కొరింథు పట్టణంలో ఎన్నో యేళ్ల తరబడి యుండిరి. ప్రాచీనుల ద్వారా ప్రాచ్య దిశతో సంబంధం కలిగియుండి, ఈ దేవత కుప్ర సముద్ర తీరానికి దూరములో ఉండిన నురుగులో నుండి పుట్టుకొచ్చినదని భావింపబడింది. ఈ అన్యమతము కుప్రలోను మరియు పెలపొన్నెసు దక్షిణ తీరమునకు కొద్ది దూరంలో నున్న సైథెర దీవిలోను ప్రముఖమైనదై యుండింది. ఈ దేవతారాధన గ్రీకుల ప్రధాన భూభాగంలో పౌలు కొరింథులో కాలు మోపుటకు షుమారు వెయ్యి సంవత్సరముల కంటె ఎక్కువ కాలమునకు మునుపే సైథెర నుండి ప్రవేశపెట్టబడినట్టు తెలుస్తున్నది. గ్రీకుల పౌరాణికగాథ కామోద్దీపన దేవత Aphrodite ను దత్తుచేసుకొని దానిని ద్యుపతి (Zeus) దేవత సంతానముగా ఘోషించినది.

ఫినీషియా మరియు కనాననీయులకు సంబంధించిన అష్తారేతు (పాత నిబంధనలో "అష్తారోతు" దేవత) దేవత, ఒక వైపు చారిత్రకంగాను మరొక వైపు సంస్కృతిపరంగాను గ్రీకుల కామోద్దీపన దేవతతో స్పష్టంగా జోడింపబడి యున్నది. దేవదాసీలు (ఆలయ వేశ్యలు), కనానులోని గర్భధారణ మతములకు సంబంధించి అధికంగా అపఖ్యాతిపాలైన విశేషాంశమై యుండిరి. ఈ వాడుక గ్రీకు పట్టణములలో ఉండిన అన్యమత్తస్థులలో ఎన్నడును ఎక్కువగా విస్తరించనప్పటికిని, కొన్ని చోట్ల ఈ పవిత్ర పడుపు వృత్తి, కామోద్దీపన దేవతతో ముడిపెట్టబడింది. గ్రీకు భూగోళశాస్త్రవేత్తయైన Strabo నూతనంగా నిర్మింపబడిన కొరింథు పట్టణాన్ని క్రీస్తు పుట్టక మునుపు షుమారు మూడు దశాబ్దాల క్రితం సందర్శించాడు. అతడు, "కామోద్దీపన దేవతాలయం కొరకు మాత్రమే ఈ దేవతకు సొంతంగా స్త్రీపురుషులచేత అంకితం చేయబడిన వెయ్యి మంది కంటె ఎక్కువ ఆలయ బానిసలు, వేశ్యలుండిరని" రచించాడు.[8] Strabo రచననుబట్టి చూస్తే, కామోద్దీపన దేవతామతస్థులు మరియు సంబంధిత వేశ్యలు ఈ పట్టణానికి అత్యధిక ఆదాయమును ఆర్జించుచుండిరని అర్థమవుతున్నది.

కొరింథులో ఈ మతమునకు సంబంధించిన పడుపు వృత్తి, పౌలు ఈ పట్టణాన్ని సందర్శించిన సందర్భంలో, ప్రబలంగా ప్రబలియుండిందని చెప్పడానికి ప్రయోజనపడు నిదర్శనముగా, వ్యాఖ్యానకర్తలు తరుచుగా Strabo ప్రకటనలను ఉదహరిస్తుంటారు. ఇటువంటి సమాచారము కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రికను పఠించు పాఠకులకు, ముఖ్యంగా అపొస్తలుడైన పౌలు వ్యభిచారము లేక జారత్వము గూర్చి పేర్కొనిన సందర్భాల్లో సహాయకరంగా ఉంటుంది. ఏదేమైనప్పటికిని, పునఃనిర్మింపబడిన రోమీయ కొరింథు పట్టణాన్ని వర్ణించడానికి Strabo ఈ విషయాలను ప్రతిపాదించాడని అనుమానించడానికి గంభీరమైన హేతువులున్నాయి. Jerome Murphy-O'Connor అంచనా అత్యధికమైన ఆదర్శ పండితుల చేత పంచుకొనబడుచున్నది:

> . . . Strabo ఇచ్చట క్రీ.పూ. 146 నాటికి ముందుండిన పట్టణ పరిస్థితిని [అనగా, ఈ

పట్టణము రోమీయుల చేత విధ్వంసం చేయబడక మునుపుటి పరిస్థితిని] ప్రస్తావిస్తున్నాడనియు, అతడు క్రీ.పూ. 29లో సందర్శించిన నూతనంగా ఏర్పడిన రోమీయుల వలసరాజ్యం కాదనియు, సందర్భం స్పష్టంగా సూచించుచున్నది.[9]

ఇంకా, వెయ్యిమంది దేవదాసీల విషయమై Strabo చేయుచుండిన ప్రతిపాదనను, క్రీ.పూ. 146 నాటికి ముందుండిన కాలములో ఉండిన కొరింథు పట్టణ సందర్భంలో సహితం, అత్యంత ఆదర్శప్రాయమైన చరిత్రకారులు గంభీరంగా పరిగణించరు Strabo, తన చెవికి వినబడిన వదంతుల ఆధారంగా నివేదిస్తున్నాడు, మరియు లైంగిక సంబంధమైన అంశాలను సంచలనాత్మకంగా రచించుటలో ఆధునిక గ్రంథకర్తలు ఎంత ఎక్కువ ఉన్ముఖులై యున్నారో, ప్రాచీన కాలమందలి రచయితలు కూడ అంత ఎక్కువ ఉన్ముఖులై యుండిరి. వేశ్యలు తమ పడుపు వృత్తిని కొనసాగించుచుండిన Aphrodite ఆలయము, "ఉన్నత కొరింథు" అయియుండవలసింది, కాని ఇటువంటి ఆలయము గూర్చిన రుజువును పురావస్తు శాస్త్రవేత్తలు అరుదుగా కనుగొన్నారు - నిశ్చయంగా వెయ్యి మంది వేశ్యల కొరకు అనుకొనబడుచుండిన ఏ స్థలమైనను దాని పరిమాణములో సరిపోదు.

అట్లయినను, పౌలు మొట్టమొదటిసారి కొరింథు పట్టణంలో కాలుమోపినప్పుడు ఇటువంటి అన్యమత వేశ్యాగమనమును అతడు కనుగొన్నాడనే స్వాధికార ప్రకటన విషయంలో యింకా ఎక్కువ తీవ్రమైన సమస్య ఒకటున్నది. రోమీయుల శుక్రుడు - సౌందర్య దేవత (Venus) కామోద్దీపన దేవత Aphrodite నకు సరిపడిన నకలు నమూనాయై యుండెను. పౌలు సందర్శించిన కొరింథు పట్టణం, రోమీయుల పరిపాలనలో ఉండిన పట్టణమై యుండింది. జూలియన్ అనే ఇంటిపేరుండిన కుటుంబము, జూలియస్ సీజర్ యొక్క కుటుంబమే, వారి వంశావళి మూలమే సౌందర్య దేవతకు దారితీసినది. ఈ దేవత రక్తం వారి నరనరాన ప్రవహించుచుండిందని వారు స్వాధికారంతో చెప్పుకొనుచుండిరి. సౌందర్య దేవత ఆలయ ప్రాంగణములో ఆలయ వేశ్యలు అతిథులను, కొనుగోలుదారులను వినోదపరచుట గూర్చిన ఆలోచనే సామ్రాట్టు కుటుంబ దృష్టిలో ఒక నేరమై యుండింది. గనుక ఇలా జరుగుటకు ఆస్కారము లేకుండినది.

ఆలయ వేశ్యాగమనముతోసహా, పంచేంద్రియ పరితోషకమైన అతిలాలసత్వంలో కొరింథు పట్టణం ప్రసిద్ధికెక్కినదై యుండింది. ఈ పరిస్థితి గూర్చి వ్యాఖ్యానిస్తూ, Strabo ఒక నానుడిని ఉదహరించాడు: "కొరింథు పట్టణ ప్రయాణం అందరికి అచ్చిరాదు."[10] కొరింథు పట్టణానికి నౌకాదళాధిపతులు మరియు వ్యాపారస్థులు తరుచుగా వచ్చుచు పోవుచుండుట ఇటువంటి పంచేంద్రియ పరితోషకమైన అతిలాల సత్వమునకు దోహదపడి యుంటుంది. అట్లయినప్పటికిని, వేశ్యాలోలత్వమునకు గ్రీకు భాష వాడుకలో ఉండిన ప్రపంచానికి సంబంధించిన రాజధాని నగర సంబందమైన ఇతర ప్రదేశాల కంటె కొరింథు పట్టణమే ఎక్కువ అలవాటు పడిపోయి యుండుట అసంభవం. వేశ్యాసాంగత్యం ప్రతి చోట ప్రబలియుండింది. అదే సమయంలో, కొనసాగుచుండిన స్వలింగ సంపర్కము నీచముగా ఎంచబడింది. మనిషి జీవితం, చవకబారైపోయింది. గర్భస్రావములు

సామాన్యమైపోయాయి, లేదా, బిడ్డలు పుట్టిన వెంటనే వారు వాతావరణానికి వదిలిపెట్టబడ్డారు. గనుక యూదు మత బోధకులు అన్యజనుల నీతినియమాలను ఏహ్యాభావంతో దృష్టించారంటే, వారి దృష్టికోణం సహేతుకమైనదై యుండింది.

కొరింథు పట్టణంలో, ఇతర గ్రీకు పట్టణములలో వలెనే, అసంఖ్యాకమైన దేవతలుండిరి. Apollo ఆరోగ్య దేవత, Aphrodite=కామోద్దీపన దేవత, Venus=సౌందర్య దేవతయే గాక, ప్రతి పైకి చిమ్మే నీటి ధారపై మరియు వనముల చెట్లపై నుండు గీతకట్టుపనిలో అల్పమైన దేవతలు, అప్సరసలు, వనదేవతల రూపములు కనబడుచుండినవి. కొరింథు పట్టణ అంగడి వీధుల్లో పౌలు సంచరించుచుండిన సందర్భంలో, ఒలింపియా దేవతల మరియు అన్యమత వీరుల విగ్రహాలను మరియు పుణ్యక్షేత్రాలను అతడు దాటి వెళ్తూ దుర్నీతిమయమైన అశ్లీల భంగిమలలో ఉండిన దేవుళ్లను, దేవతలను, అప్సరలను, వనదేవతలను వర్ణించుచుండిన కళాఖండాలను గమనించి యుంటాడు.

Asclepius=ఆరోగ్యము, ఔషధముల దేవత, మరియు Demeter=భూమాత (పంట దేవత) కూడ పేర్కొనబడవలసి యుంటున్నది. రోమీయుల గ్రామ చావడికి పశ్చిమాన పట్టణ గోడలో స్వస్థతను చేకూర్చు ఆరోగ్య, ఔషధముల దేవత Asclepius పేరిట ప్రతిష్ఠింపబడిన ఆలయము పురావస్తుశాస్త్ర త్రవ్వకాలలో బయటపడింది. కొరింథు పట్టణం, దాని దృష్టినంత ప్రధానంగా ఈ దేవత మీద నిలిపిన ప్రాముఖ్యమైన స్వస్థత కేంద్రమై యుండింది. Peloponnesus పట్టణమునకు మరియు Cos దీవి మరియు ఆసియలోని Pergamum పట్టణానికి ఈశాన్యములో ఉండిన Epidaurus[11] పట్టణానికి యాత్రికులు తండోపతండలుగా వచ్చుచు పోవుచునుండిరి. Asclepius దేవత, గ్రీకు దీవులలో సాపేక్షంగా క్రొత్త దేవతయై యుండినప్పటికిని, గ్రీకులలోఎంతో ప్రజాదరణ పొందినది. కొరింథు పట్టణంలో Asclepius దేవత నిలబెట్టబడియుండిన స్థలంలో, కాల్చబడిన ఎరుపు రంగుగల పూల జాడీల భాగములు దాచబడిన ఒక చోటును పురావస్తు శాస్త్రవేత్తలు తమ త్రవ్వకాలలో కనుగొన్నారు. ఇవి బహుశా వారిని స్వస్థపరచవలెనని ప్రజలు చేసిన నిర్దిష్టమైన మనవులను ఈ దేవత మర్చిపోకుండునట్లు ఆమెకు జ్ఞాపకం చేయుట కొరకు లేదా ఏదైన ఒక స్వస్థత ఆమెనుబట్టియే కలిగినదని ఆరోపింపబడు ఆనందము వ్యక్తము చేయడానికి ఉద్దేశింపబడినవై యుండవచ్చు. పౌలు కొరింథు పట్టణమును సందర్శించిన సమయంలో ఏనేకులు ఈ ఆలయమునకు తరుచుగా వచ్చుచు పోవుచునుండిరి.

పట్టణమునకు ఉత్తరాన, "ఉన్నత కొరింథు" ఉండిన మైదానములలో, Demeter=భూమాత (పంట దేవత) మరియు ఆమె కుమార్తె, Persephone ఆలయ శిథిలాలున్నవి. సహవాసము కొరకును, వారి భోజనములను పంచుకొనుటకును ఇచ్చటికి వచ్చుచుండిన సంకేతాలు కనబడుచుండినవి. ఇతర కళాకృతులలో, పురావస్తు శాస్త్రవేత్తలు మట్టి ఫలకములు కనుగొన్నారు. వాటి మీద శాపనార్థ పలుకులు రచింపబడి యుండినవి. దేవతాభక్తుడొకడు వాని శత్రువునకు విరోధంగా గిట్టమిని కలిగియుండినప్పుడు, ఈ దేవత ఆ ఫలకముపై ఒక శాపనార్థమును రచించి, దానిని ఆలయ ప్రాంగణములోని నేలలో పాతిపెట్టి, పగ తీర్చబడవలెనని దేవతకు ప్రార్థిస్తాడు.

పౌరాణిక గాథల్లో, Persephone=నశింపజేయు దేవత, అధోలోకపు దేవతయైన Plutoతో సంబంధాలు కలిగియుండింది. ఒకడు వాని శత్రువుపై శాపనార్థం ఉచ్చరింప దలచినప్పుడు ఇటువంటి దేవుళ్లు, దేవతలు ప్రత్యేకంగా ప్రయోజన కరమైనవారై యుందురని పరిగణింపబడ్డారు.

కొరింథు పట్టణంలోను దాని పరిసర ప్రాంతాల్లోను పూజింపబడిన కొన్ని దేవతలు సాపేక్షంగా క్రొత్తవారై యుండినవి. ప్రాచ్య దిశలోని మర్మముతో కూడిన అన్యమతారాధికు (mystery cults) పూజా విధానములు ఎక్కువగా జనరంజకమైనవై యుండినవి. చిన్న ఆసియాలో, పురావస్తు శాస్త్రవేత్తలు దొడ్డ యిల్లాలుగా పరిగణింపబడిన Cybele మరియు ఒక యవన చెలికాడు, Adonis యొక్క అనేక చిత్తరువులను కనుగొన్నారు. క్రియలో ప్రాచీన ఐగుప్తు దేశ సంతానమిచ్చు దేవత Isis యొక్క వర్ధిల్లుచుండిన అన్యమతారాధికుల కేంద్రం ఉండింది. Cybele మరియు Isis, పౌలు కాలమునాటికల్లా మర్మసహితమైన మతాచారములను మరియు ఇతర సాంప్రదాయాలను చేర్చడం ద్వారా గ్రీకు విధానాలకు బహు చక్కగా అనుకూలించుకొనబడ్డారు.

రోమీయుల కొరింథులో తలెత్తిన మతపరమైన మరొక శక్తి సమనార్థమైనదై యుండింది. నాదిని మరియు కొరింథు పట్టణ చావడికి సమీపాన గల వేదిక మీద నిర్మింపబడిన గొప్ప దేవాలయము యొక్క కట్టడములకు సంబంధించిన కొంత వస్తు సామగ్రిని పురావస్తు శాస్త్రవేత్తలు వారి త్రవ్వకాలలో వెలికి తీశారు.ఇటువంటు రూపంలో గ్రీకుల దేవాలయములు కాదు, గాని రోమీయుల దేవాలయములు నిర్మింపబడినవి. పట్టణములోని సామ్రాజ్యాధినేత ఒక దేవతగా ఆరాధింపబడుచుండిన పూజావిధానంలో (Emperor Cult) దేవాలయము ఒక భాగమై యుండుట, ఇందుకు సంబంధించిన ఉత్తమమైన వివరమై యున్నది. ఇది బహుశా మరణించిన మహచక్రవర్తియైన Augustus భార్య Livia, మరియు మరొక ప్రాచీన రోమా సామ్రాట్టైన Tiberius యొక్క తల్లి గౌరవార్థమై ఏర్పడియుంటుంది. పౌలు ప్రవేశించిన నాటికి చక్రవర్తులు ఆరాధింపబడుచుండుట కొరింథులో బాగా పాదుకొనిపోయి యుండింది, కాని చక్రవర్తుల కుటుంబాల్లో మరణించినవారు మాత్రమే ఆరాధింప బడుచుండిరి. సామ్రాజ్యాధినేత ఆరాధన విధానం కొంత మేరకు పూర్వీకులను పూజించుట వంటిదై యుండింది, అయితే రోమా మహా సభ చేత దేవతలుగా ఘోషింపబడినవారు మాత్రమే నివాళులర్పింపబడు ఇట్టి విధానమునకు అర్హులుగా పరిగణింపబడ్డారు. మొదటి శతాబ్దంలో, రోమా సామ్రాజ్యమునేలిన చక్రవర్తులలో మూడవ సామ్రాట్టు Caligula మరియు Nero వంటి వెర్రిబాగోగులు, వారు సజీవులుగా ఉన్నప్పుడే తమ్మును తాము దేవుళ్లుగా ఘోషించుకొన్నారు. పౌలు అచ్చట ఉన్నప్పుడు, చక్రవర్తులను ఆరాధించుచుండినవారికి కనుబమ్మలు ఎగరవేస్తూ, కన్నెర్రజేస్తూ ప్రజలను లోపరచుకొనుచుండిన వారితో ఎటువంటి సంబంధమైనను లేకుండినది. మతపరమైన ఇతర ఏర్పాట్లవలెనే, చక్రవర్తులను ఆరాధించుచుండినవారు ప్రజలు ప్రభావితము చేయలేక పోవుచుండిన శక్తుల గూర్చి వివరణ ఇచ్చారు.

కొరింథులో పౌలు, శతాబ్దాల తరబడి పాదుకపోయిన సంపన్నమైన మరియు వైవిధ్యమైన మతసంబంధ దృశ్యమును కనుగొనియుంటాడు. స్థానిక ప్రజలందరు

ఆరాధించుచుండిన దేవుళ్లందరు వ్యర్థమైన విగ్రహములు మాత్రమే అనేది అతని సందేశమై యుండింది. నిజమైన ఒకే ఒక్క దేవుడు తనను తాను మోషే మరియు పాత నిబంధనలోని ప్రవక్తల ద్వారా ఇశ్రాయేలుకు ప్రత్యక్షపరచుకొన్నాడు; ఆ తరువాత, క్రొత్త నిబంధనలో, ఆయనను తనను తాను సిలువవేయబడిన యేసు క్రీస్తు ద్వారా సకల ప్రజలకు ప్రత్యక్షపరచుకొన్నాడు. ఈ విగ్రహారాధికులకు జీవముగల దేవుని గూర్చి బోధించుట కష్టతరమైన కార్యమే.

## కొరింథులో క్రైస్తవ సమాజమును స్థాపించుట

పౌలు కొరింథుకు వచ్చిన మీదట, పట్టణ వీధుల్లో ఎలా ప్రవర్తించాలో అతడు తెలుసుకొనవలసి యుండింది. త్వరలోనే యూదుల సమాజముండిన చోటును కనుగొనడానికి బయల్దేరాడు. రోమా ప్రపంచంలోని రాజధాని సంబంధమైన కేంద్రాల్లో దాదాపు అన్ని చోట్ల యూదులు నివసించుచుండిరి. వారిలో కొందరు బానిసలై యుండగా, మరి కొందరు విడుదల నొందిన పేదలై యుండిరి, కాని ఇతరులు వ్యాపారస్తులు మరియు సాహుకారులై యుండిరి. కొరింథు పట్టణం గుండా పయనించు తోటి దేశ వాసులు బస చేయుటకు వసతిగా ఉండునట్లు వారి సమాజమందిరములను ఆనుకొనే కొన్ని చిన్న చిన్న గదులు నిర్మింప బడినవి. లేదంటే, యూదు నియమము ప్రకారము సిద్ధము చేయబడిన ఆహారము దొరకడము కష్టముగా ఉండింది. అపొస్తలుడు సహితం ఇట్టి వసతిని అనుకూలించుకొని యుంటాడు.

కొరింథులోని పురావస్తు ప్రదర్శనశాలకు సమీపంలో ప్రాచీన సమాజ మందిరము యొక్క ద్వారబంధపు అడ్డుదూలమునకు సంబంధించినదిగా కనిపించు గ్రీకు శిలాశాసనం ప్రముఖంగా ప్రదర్శింపబడి యున్నది. “హెబ్రీయుల సమాజ మందిరము” అనే అర్థమిచ్చు గ్రీకు పదసముదా యములోని కొన్ని మాటలు చదువబడుటకు స్పష్టంగా ఉన్నాయి. ఈ రాయి కనుగొనబడుటకును చేపట్టబడిన తొలి పురవాస్తు త్రవ్వకాల పనులకును సంబంధం లేకుండిన ఈ రాయి వంద సంవత్సరముల కంటె ఎక్కువ కాలమునకు మునుపే కనుగొనబడింది. శిలాశాసనము యొక్క తేదీని కచ్చితంగా నిర్ణయించడం కష్టంగా ఉండింది; కాని రచనా శైలి ఆధారంగా, అది పౌలు కొరింథు పట్టణాన్ని సందర్శించిన కొన్ని వందల సంవత్సరముల తరువాత వ్రాయబడిందని అనేక మంది అనుభవజ్ఞులు నిర్ణయిస్తున్నారు. కొరింథు పట్టణములో యూదు లుండిరని ఈ రాయి చాటి చెప్పుతున్నది.

చాలా వరకు, ఈ సమాజమందిరములో ఆరాధించుచుండిన వారిలో నుండే పౌలు అనేక సంవత్సరముల వరకు తన జీవితం ముడిపడిపోయిన జంటను కనుగొనియుంటాడు. వారే, అకుల మరియు ప్రిస్కిల్ల, లేదా పౌలు వారిని ఎల్లప్పుడు “అకుల మరియు ప్రిస్క” అని సంబోధించుచుండినవారు (16:19). వారు తోలుతో చేయబడిన సరుకులను మరియు గుడారముల వ్యాపరము చేయుచు విస్తారంగా ప్రయాణాలు చేయుచుండిన వ్యాపారస్తులై యుండిరి (అపొ. 18:3). ఇటీవలనే, వారు రోమా పట్టణం నుండి కొరింథు పట్టణానికి విచ్చేశారు; కాని వారి పితరుల స్వస్థలం, నల్ల

సముద్రము (Black Sea) యొక్క దక్షిణ తీరాన తూర్పు పడమరలలో విస్తరించియుండిన ప్రదేశం, పొంతులోని (Pontus) రోమా రాష్ట్రమై యుండింది. వారి స్వస్థలం వ్యాపారానికి సుముఖమైన చోట నెలకొనియుండిన ప్రముఖమైన సినోప్ (Sinope) నగరమై యుండవచ్చు. వారిని రోమా పట్టణమునకు నడిపించిన పరిస్థితులేమై యుండినవో లూకా వర్ణించలేదు, కాని రోమా సామ్రాజ్యంలో రవాణా సౌకర్యములుండిన భూమార్గములు మరియు సముద్ర మార్గములు వారిని ఇటలీ దేశమునకు సంబంధించిన ద్వీపకల్పమునకు తీసికొని వచ్చాయి. Sinope లోను మరియు Pontus లోని ఇతర పట్టణాల్లోను చర్చాసదస్సులను నిర్వహించ డానికి ఈ దంపతులు అవకాశములు కనుగొనియుంటారు. ఏదేమై నప్పటికిని, వారు రోమా పట్టణము నివసించుచుండుకు అంతరాయం కలిగింది. వారి అధీనమును అధిగమించిన రాజకీయపరమైన సంఘటనలు వారు రోమా పట్టణం విడిచి వెళ్లిపోడానికి కారణమయ్యాయి (అపొ. 18:2).

అకుల మరియు ప్రిస్కిల్ల కొరింథు పట్టణమునకు వచ్చిన ఇదే సమయంలో రోమా పట్టణంలోని యూదుల సమాజంలో చోటుచేసుకొనిన అల్లకల్లోలమును, అకుల మరియు ప్రిస్కిల్ల కొరింథు పట్టణమునకు వచ్చిన సమయానికి ఇంచుమించుగా సమకాలికులైన రోమా చరిత్రకారులు గ్రంథస్థం చేశారు. రెండవ శతాబ్దం తొలి రోజుల్లో రచిస్తూ, పౌలు కొరింథు పట్టణమును చేరుకొనక మునుపటి ఒకటి రెండు సంవత్సరముల క్రిందట, చక్రవర్తియైన క్లౌదియ (Claudius) యూదులను రోమా పట్టణంలో నుండి దేశబహిష్కరణ గావించుచుండెనని రోమా చరిత్రకారులలో ఒకడై సూటోనియస్ (Suetonius) గ్రంథస్థం చేశాడు. "ఈ అల్లరనంతటిని క్రెస్టస్ [Chrestus] రెచ్చగొట్టాడని" చరిత్రకారుడు చెప్పుతున్నాడు.[12] ఈ "Chrestus" ఎవరో. అతని గుర్తింపేమిటో మున్నగునవి తీవ్రమైన ఊహాగానాలకు దారి తీసిన అంశమయ్యింది. "దయగల" లేక "ఉదారస్వభావముగల" అని అర్థమిచ్చు ఈ పేరు, ల్యాటిన్ భాష మాట్లాడబడుచుండిన ప్రాంతాల్లోని బానిసల్లో సామాన్యమైనదై యుండింది. ఇతరత్రా సుపరిచితుడుకాని "Chrestus" అనే వాడు ఏదో ఒక అసంతుష్టి గూర్చి యూదుల సమాజమును పురికొల్పడమనేది సంభవము కాదని అర్థమవుతున్నది. అంతమాత్రమేగాక, "Chrestus" యొక్క అక్షర క్రమము "Christus" అనే పదమునకు దగ్గరగా ఉన్నది, ఇది "క్రీస్తు"కు ("Christ") ల్యాటిన్ పదమై యున్నది. సూటోనియస్, ఈ సంఘటన సంభవించిన 50 కంటె ఎక్కువ సంవత్సరముల తరువాత మరియు యూదుల సమాజంలో తలెత్తిన పరిస్థితుల గూర్చి సరైన పరిచయము లేకుండానే రచిస్తూ, "Chrestus" మరియు "Christus"కు మధ్య తేడా ఏమిటో తెలియక తికమకపడియుండవచ్చు. నజరేతువాడైన యేసు, దేవుని క్రీస్తై యుండెననే స్వాధికార ప్రకటనల విషయమై ప్రత్యేకించి యూదలో సంభవించిన సంఘటనల గూర్చి రోమీయులైన యూదుల మధ్య అభిప్రాయ భేదాలు మరియు అల్లరులు తలెత్తి యుండవచ్చు. అల్లరిని సహించక పట్టణంలో నుండి యూదుల నందరిని బహిష్కరించడం ద్వారా దానిని అణచివేయాల్సిందేనని రోమీయ అధికారులు నిర్ణయించుకొని యుందురు.

రోమా పట్టణంలోని యూదులలో చెలరేగిన అల్లకల్లోలం క్రైస్తవ్యమును ప్రవేశపెట్టినందువలననే తలెత్తినట్లయితే, అంత శీఘ్రపు తేదీ విషయంలో (సుమారు క్రీ.శ. 49) అది చెప్పుకోదగిన విషయమే. ఈ అలజడి ప్రభువైన యేసు క్రీస్తు సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి, తిరిగి లేచిన తరువాతి 20 సంవత్సరముల కంటె తక్కువ కాలములో చోటుచేసుకొన్నది. చాలా వరకు, అకుల మరియు ప్రిస్కిల్లను పౌలు కలుసుకొనినప్పుడు, వారు అప్పటికే క్రైస్తవులై యుండిరి. అపొస్తలుడైన పౌలు వారికి బోధించాడనిగాని లేదా వారికి బాప్తిస్మమిచ్చాడని గాని, పవిత్ర రచన ఏమియు తెలియజెప్పడము లేదు. ఎఫ్. ఎఫ్. బ్రూస్ తన అభిప్రాయాన్ని ఇలా తెలుపుతున్నాడు,

> అకుల మరియు ప్రిస్కిల్ల గూర్చి పౌలు చేయుచుండిన ప్రస్తావనలలో దేనిలోనైనను వారు అతని ద్వారా క్రీస్తునంగీకరించారనడానికి ఏ ఆచూకీయైనను లేదు; సకల సూచనలు వారు పౌలును కలుసుకొనక మునుపే క్రైస్తవులై యుండిరనియు, అదే ప్రకారంగా వారు రోమా పట్టణంలో నివసించుచుండిన కాలములో సహితం వారు క్రైస్తవులై యుండిరని తెలియజెప్పుచున్నవి . . .[13]

పౌలు ఈ దంపతులతో తన వ్యాపారమును పంచుకొనుట మాత్రమే కాదు గాని వారు స్వీకరించి అభ్యసించుచుండిన విశ్వాసము కూడ ఒక్కటే అయియుండింది. కొరింథులోని క్రైస్తవ సమాజం, పౌలు ఈ పట్టణంలోనికి రాక మునుపే మొదలయ్యింది.

భూసంధిలో నిర్వహింపబడుచుండిన ఆటల మూలాన అకుల మరియు ప్రిస్కిల్ల కొరింథులో నివాసమేర్పరచుకొని యుండవచ్చు. ప్రయాణీకులు ఈ ఆటలకు హాజరైనప్పుడు, వారికి ఆశ్రయ స్థలము అవసరమవుతుంది. ఈ దంపతులు తోలుతో తయారుచేసిన వస్తువులు, చేతితో కుట్టిన గుడారములు మొదలగువాటిని క్రీడాకారులు మరియు క్రీడలను చూడవచ్చిన ప్రేక్షకుల మధ్య అమ్మకము చేయగలుగుటకు వారికి చాలా సౌకర్యవంతముగా ఉండియుంటుంది. కొంత కాలము, పౌలు వారితో కూడ కలిసి పనిచేశాడు, ఆ యా చర్చాసదస్సులలో అవకాశము దొరికినపుడెల్లా ప్రజలకు క్రీస్తును ప్రకటించాడు. అపొస్తలుడు ప్రయాసపడుచు తన చేతులతో పనులు చేయడానికి ప్రతికూలంగా లేకుండెను (1 థెస్స. 2:9); అయితే అనేక వారములు గతించక మునుపే, సీల మరియు తిమోతి మాసిదోనియ నుండి వచ్చి చేరుకొన్నారు. పౌలు తన సమయమంతటిని పూర్తిగా సువార్త ప్రకటిస్తూ సంఘములను స్థాపించుటకే ఉపయోగించుకొనగలుగునట్లు వారు కొంత డబ్బు తీసికొని వచ్చినట్లు కనబడుతున్నది (అపొ. 18:5; 2 కొరింథీ. 11:9).

పౌలు ప్రదర్శించుచుండిన దూకుడుతనముతో కూడిన ప్రయాసములను యూదులు వ్యతిరేకించినప్పుడు, పౌలు సమాజ మందిరమునకు సమీపమున ఉండిన తన గదిలో నుండి దగ్గర్లోనే ఉండిన తీతియు యూస్తు (Titius Justus) అను వాని ఇంటికి వెళ్లియుంటాడు. పౌలు తన ఇంటికి రాకమునుపే, తీతియు "దేవునియందు భక్తిగలవాడై" యుండెను (అపొ. 18:7). ఇతడు యూదు సాంప్రదాయముల నన్నింటిని ఎన్నడును పాటించుచుండలేదని అర్థమవుతున్నది. అతడు మరియు అతని సమకాలీనులలో అనేకులు యూదు మతము, దాని ప్రాచీనత్వము, దేవుని ఏకత్వము

గూర్చి దానికుండిన అవగాహన, మరియు దాని ఉన్నతమైన నైతిక ఆదర్శముల పట్ల ఆకర్షితులయ్యారు. క్రీస్తునుబట్టి, సున్నతిగాని, ఆచార ప్రకారంగా పవిత్రీకరింపబడుటగాని, మరియు ఇటువంటి ఇతర అల్పమైన విషయాల అవసరత లేకుండానే వారిని యూదు మతమునకు ఆకర్షించిన విషయాలను పౌలు వారికి విదితంగా వివరింపగలిగి యుండెను. పౌలు కొరింథులో ఉన్నప్పుడు యూదులు మరియు అన్యజనులు సహితం క్రీస్తును ఒప్పుకొనునట్లు వారిని నడిపించాడు. క్రిస్పు (Crispus), యూదు సమాజంలోని ఒక నాయకుడు, అతనితోపాటు పెద్దవారైన అతని పిల్లలు, మరియు బానిసలు మరియు అనేక మంది ఇతర కొరింథీయులు క్రీస్తునంగీకరించిన మీదట బాప్తిస్మము పొందారు.

చివరకు, కొరింథు పట్టణంలో తన మనుగడను సాగించుటలో పౌలు అత్యంత సఫలీకృతుడయ్యాడు. అతనిని వ్యతిరేకించుచుండిన యూదులు ఇతోధికంగా ఉగ్రులయ్యారు. తన ప్రాణానికి ముప్పు పొంచియున్నదని గ్రహించిన పౌలు, అచ్చట నుండి వెళ్లిపోవలెనని తీర్మానించుకొన్నాడు. ఏదేమైనప్పటికిని, “నీవు భయపడక మాటలాడుము, మౌనముగా ఉండకుము; . . . ఈ పట్టణములో నాకు బహు జనమున్నది” అని ప్రభువు అతనితో సూటిగా మాటలాడినందున, కొరింథు పట్టణంలో పౌలు నిలిచియుండినకాలం పొడిగింపబడింది (అపొ. 18:9, 10). పౌలు తన ఉపదేశములను కొనసాగించాడు. ప్రాచీన పట్టణాల్లోని ప్రజలు వారికి ఏపైనా క్రొత్త ఆలోచనలు, అభిప్రాయాలు తెలియజెప్పబడినప్పుడు వాటిని స్వీకరించడానికి ఎక్కువ సుముఖంగా లేకుండిరి; కాని అపొస్తలుడు అదే పట్టణంలో “ఒక సంవత్సరము మీద ఆరు నెలలు” ఉండగలిగాడు (అపొ. 18:11), ఇంత ఎక్కువ కాలం పౌలు మరెచ్చటనైనను ఉండలేదు. అకయనేలుచుండిన రోమా సామంతరాజు యెదుట యూదు సమాజం అతని మీద నేరారోపణలు చేసినప్పుడు పౌలు చేపట్టిన సువార్త ప్రకటన పనులు ముగింపుకొచ్చాయి. అయితే వారు చేసిన నిందారోపణల విషయంలో గల్లియో (Gallio) తృప్తిచెందలేదు (అపొ. 18:17). గల్లియోకు సంబంధించినంత వరకు, పౌలు మరియు యూదులకు మధ్య ఏర్పడిన మతపరమైన వివాదం యూదు సమాజం తమంతట తామే పరిష్కరించుకొనవలసిన అంతరంగిక విషయమై యుండింది. ఏదేమైనప్పటికిని, కొరింథులోని అలజడి రోమా పట్టణంలో సహితం చెలరేగడమును సామంతరాజు అనుమతించలేదు. ఆ సమయంలో, పౌలు కాదు గాని సమాజమందిరమునకు అధికారిగా నూతనంగా నియమితుడైన సొస్తెనేసు (Sosthenes) బహిరంగముగా అవమానపరచబడి న్యాయపీఠము యెదుట కొట్టబడ్డాడు. “అయితే గల్లియోను వీటిలో ఏ సంగతిని గూర్చియు లక్ష్యపెట్టలేదు” అని లూకా వ్రాస్తున్నాడు (అపొ. 18:17బి).

చట్టబద్ధత విషయంలో గల్లియో, స్యూటోనియస్ (Suetonius) నుండి సహేతుకంగా అర్థంచేసుకొనబడిన ముఖ్య వైఖరిని అనుసరిస్తున్నట్టు కనబడుతున్నది: రోమీయులకు సంబంధించినంత మేరకు, క్రైస్తవ్యము యూదు మతంలో ఒక వర్గమై యున్నది.[14] గనుక ఇట్టి భేదాభిప్రాయాలను యూదులు తమలో తామే పరిష్కరించుకొనవలెనని వారాశించుచుండిరి. అల్లకల్లోలముగా పరిణమించే వాదోపవాదములను రోమీయులు

సహించరు. యూదుల మధ్య చెలరేగిన అంతరంగిక రచ్చ బహిరంగ అరాచకముగా ప్రజల్లోనికి ప్రాకినప్పుడు ప్రతి ఒక్కరు ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చుచున్నదని వారు తర్కించుచుండిరి. కనీసం ఆదిమ దశాబ్దాలలోనైనా, రోమీయ చట్ట ప్రకారం యూదులు ప్రయోజనము పొందిన అదే కాపుదల క్రైస్తవులకు కూడ సమకూర్చబడింది. పౌలును గల్లియో ఒర్చుకొనినప్పటికిని, అతడు కొరింథు పట్టణంలో తన వెంటబడుచుండిన శత్రువులను ఏర్పరచుకొన్నాడని పౌలు అర్థంచేసుకొన్నాడు. పౌలు కొంత కాలంగా యెరూషలేమునకు వెళ్లలేదు, గనుక ఇప్పుడైనా యెరూషలేములోని క్రైస్తవులను సందర్శించవలెననియు, తాను చేపట్టిన సువార్త ప్రకటన పనుల గూర్చి వారికి వివరింపవలెననియు, అచ్చటి అభివృద్ధి పనుల గూర్చి తెలుసుకొనవలెననియు పౌలు నిర్ణయించుకొన్నాడు. అటుతరువాత, రోమా సామ్రాజ్యమందంతటను సంఘములను స్థాపించు పనులను మరొక పర్యాయం చేపట్టుటకు తిరిగి వచ్చును.

## ఎఫెస్సు, కొరింథు, మరియు పౌలు

పౌలు, అకుల మరియు ప్రిస్కిల్లతో కలిసి కొరింథు పట్టణం నుండి బయల్దేరాడు. యెరూషలేమునకు వెళ్లుచుండిన మార్గంలో అతడు మొట్టమొదట ఆగిపోవాలని ఆశించిన స్థలం, ఎఫెస్సు. కొరింథులో తాననుభవించిన క్షేమమునకు కృతజ్ఞతా సూచకంగా కాబోలు, పౌలు నాజీరు వ్రతమునకు పూనుకొన్నాడు (సంఖ్యా. 6:2-5). కొరింథునకు తూర్పున కెంక్రెయలో ఉన్న ఓడరేవును దాటక మునుపే ఇట్టి వ్రతము యొక్క సమయం అయిపోయింది. గనుక తదనుసారంగా, అతడు సముద్ర ప్రయాణం మొదలుపెట్టక మునుపు తన తల వెంట్రుకలను కత్తిరించు కొన్నాడు (అపొ. 18:18). ఎఫెస్సు చేరుకొన్న మీదట, పట్టణములోని యూదుల సమాజమందిరములో క్రీస్తును ప్రకటించాడు, ఫలితంగా చెప్పుకోదగ్గ అల్లరి చెలరేగింది; అయితే అతడు యెరూషలేమునకు వెళ్లవలెనని ఆతురపడుచుండెను. పెంతెకొస్తు దినాన స్థాపింపబడిన సంఘము యొక్క వార్షికోత్సవము నాటికి యెరూషలేమునకు చేరుకొనవలెననేది ఈ ఆతురతకు గల కారణమై యుండవచ్చు. తాను తిరిగి వచ్చునని ఎఫెస్సులోని యూదులకు మాట ఇచ్చి, అపొస్తలుడు దక్షిణ దిశగా మొదలుపెట్టి ఆ తరువాత తూర్పున మధ్యధరా సముద్ర తీరాన ఉన్న లెవంట్ (Levant) దేశాల వైపుగా తన సముద్ర ప్రయాణాన్ని సాగించాడు. అకుల మరియు ప్రిస్కిల్ల ఎఫెస్సు పట్టణంలో నిలిచిపోయి, తమ వ్యాపారాన్ని సాగించి, యేసే క్రీస్తని సాక్ష్యమిస్తూ వెళ్లారు.

పౌలు నెలల తరబడి, బహుశా ఒక సంవత్సరము లేదా అంత కంటె ఎక్కువ కాలం చేసిన ప్రయాణం గూర్చి, లూకా కేవలము ఒకటి రెండు మాటల్లో తెలియజెప్పుతున్నాడు (అపొ. 18:22; 19:1). సరైన సమయంలో, అపొస్తలుడు తాను మాట ఇచ్చినట్టే ఎఫెస్సునకు తిరిగి వచ్చాడు. మూడు నెలల వరకు సమాజమందిరములో బోధించుచు వచ్చాడు, కాని అతడు యూదులతో ఇతర పట్టణాల్లో అనుభవించిన అదే అనుభవం ఇక్కడ కూడ ఎదురయ్యింది. సమాజమందిరములోనికి అతనిని ప్రవేశింపనీయలేదు, గనుక తురన్ను (Tyrannus) అను నొకడు నిర్వహించుచుండిన పాఠశాల ప్రాంగణంలో

గల ఆశ్రయమును కనుగొన్నాడు. ఈ పాఠశాలలో విద్యనభ్యసించుచుండిన విద్యార్థులు సెలవుల్లో వెళ్లినప్పుడు, క్రీస్తును ప్రకటించడానికి పౌలు ఈ ప్రాంగణమును సద్వినియోగము చేసుకొనుచుండెను. ఇలా రెండు సంవత్సరముల వరకు కొనసాగించాడు. గనుక సువార్త ఎఫెస్సు పట్టణ ప్రజల హృదయాల్లో పాదుకొనిపోవుట మాత్రమే కాదు, గాని ఆసియాలోని రోమీయుల రాష్ట్రంలో కూడ వ్యాపించినది (అపో. 19:10). పౌలు ఎఫెస్సులో ఉన్నప్పుడు సంభవించిన కొన్ని సంఘటనలను మాత్రమే లూకా గ్రంథస్థం చేశాడు, కాని పౌలు సాధించుచుండిన సఫలీకృతముతోపాటు అతనికి తీవ్రమైన వ్యతిరేకత కూడ ఎదురయ్యిందని రుజువుచేయడానికి ఇవి చాలు.

అతడు కొరింథు, థెస్సలొనీకయ, మరియు ఇతర గ్రీకు భాష మాటలాడబడుచుండిన పట్టణములలోని క్రైస్తవులు అతనిని క్రమము తప్పక వారి సంత వీధుల్లో సంచరించుచుండిన సంచాలక ఉపాధ్యాయులతో పోల్చుటకు లేదా వారితో సమానునిగా ఎంచుటకు శోధింపబడుదురనే విషయం పౌలునకు ఎరుకే. మొదటి శతాబ్దమునాటి గ్రీకు భాష మాటలాడబడుచుండిన ప్రపంచంలో తత్త్వవేత్తలైయుండిన సంచాలక ఉపాధ్యాయులు ఎదురగుచుండుట సామాన్యమే. వారిలో అనేకులు బిగ్గరగా మాటలాడుచుండిరి, వికృతమైన చేష్టలు చేయుచుండిరి, గనుక సాధారణంగా వారు తృణీకరింపబడుచుండిరి. వారు తమ ఆలోచనలను బహిరంగ స్థలాల్లో ప్రకటిస్తూ, వారు చేయుచుండిన సేవలకుగాను డబ్బులియ్యవలసిందని ప్రజలను బలవంతంచేస్తూ, ఎవరైనా ఒకరిద్దరు వారిని వెంబడించినట్లయితే వారిని తమ వెంట బెట్టుకొని, మరొక చోటికి మారుచుండిరి. డియో క్రిసొస్తం (Dio Chrysostom), పౌలునకు దాదాపుగా సమకాలీనుడైనవాడు, భూసంధి క్రీడలను వీక్షించుచుండిన కుతర్కవాదులైన ప్రేక్షకులను ఇలా వర్ణిస్తున్నాడు:

> పొసెయ్డొన్స్ ఆలయము [Poseidon's temple] చుట్టూర సమావేశమైన దౌర్భాగ్యులైన కుతర్కవాదుల సమూహము ఒకరి నొకరు అసభ్యకరమైన పేర్లతో పిలుచుకొంటూ, బిగ్గరగా కేకలు వేయుచుండగా వినబడుచుంసిన సమయమది, వారి శిష్యులని పిలువబడినవారు ఒకరితో నొకరు పోట్లాడుకొనుచుండగా గమనింపబడిన సమయమది, అనేక మంది రచయితలు వారి బుద్ధిహీనమైన రచనలను బిగ్గరగా చదువుచుండగా వినబడుచుండిన సమయమది, అనేక మంది కవులు వారి కవితలను వినిపించుచుండగా శ్రోతల హర్షధ్వానాలు వినబడుచుండిన సమయమది, అనేక మంది గారడీవారు తమ గారడీ విద్యను ప్రదర్శించుచుండిన సమయమది, సోదెచెప్పువారు ఇతరుల అదృష్టములను వివరించుచుండగా వినబడుచుండిన సమయమది, అనేక మంది న్యాయవాదులు తీర్పులను వక్రీకరిస్తూ వాటిని తలకిందులు చేయుచుండిన సమయమది, అనేక మంది వీధిబేరగాళ్లు బేరాలాడుచు వారికి అందుబాటులో నున్న ప్రతి చిల్లర వస్తువును అమ్ముకొనుచుండిన సమయమది.[15]

పౌలు కొరింథులో వదిలిపెట్టి వెళ్లిన క్రైస్తవులలో కొందరు పౌలు కూడ క్రిసొస్తం వర్ణించిన అదే రకమైన ప్రజల వర్గమునకు చెందినవాడేయని తీర్మానించుకొన్నట్టు

స్పష్టమవుతున్నది. గనుక వారు ఇక మీదట మరెన్నడైనను పౌలు బోధలు వినకూడదని నిర్ణయించుకొన్నారు. ఏదేమైనప్పటికిని, ఈ విషయంలో వారు పొరపాటు చేశారు. ఎందుకనగా పౌలు ప్రజలకు క్రీస్తును ప్రకటిస్తూ, వారిని క్రీస్తు నొద్దకు నడిపిస్తూ, వారికి బాప్తిస్మమిస్తూ, నూతన విశ్వాసులకు మరి ఎక్కువగా బోధిస్తూ, వారిని బలపర్చుచుండెను. ప్రభువు రాకడ కొరకు అత్యాశతో ఎదురుచూస్తూ, అతనితోపాటు పరిశుద్ధ జీవితములను జీవించు క్రైస్తవ సంఘములను మరియు సమాజములను స్థాపించుటలో, స్థాపింపబడిన వాటిని బలముగా స్థిరపరచుటలో అతడు అత్యంత ఆసక్తిపరుడై యుండెను. అపొస్తలుడైన పౌలు ఎఫెస్సు పట్టణంలో పని చేస్తున్నాడనంటే, కొరింథు పట్టణమును పట్టించుకొనడం లేదని అర్థం కాదు. ఎఫెస్సులోని పరిచర్య సఫలీకృతముగాను, తన సమయమును శక్తిని కోరుచు సాగుచుండినదై యుండినట్లే, కొరింథులో ఉండిన తన స్నేహితుల గూర్చిన సమాచారమును ఎప్పటికప్పుడు అతడు తెలుసుకొనుచుండెను.

*Pax Romana*, అనగా "రోమీయుల పరిపాలన వలన ఏర్పడిన శాంతి" సమయంలో కొరింథు మరియు ఎఫెస్సు వంటి అత్యధిక జనాభా ఉండిన కేంద్రముల మధ్య ఓడల రాకపోకలు సాగుచుండుట సర్వసామాన్యమే. బహుశ అతని బాట ఒక వ్యాపారసురాలైన క్లోయె (Chloe) కొరకు పనిచేయుచుండిన నావికులకు లేదా వ్యాపార సంబంధులకు అడ్డముగా వెళ్లియుండవచ్చు. అతడు వారిని "క్లోయె ప్రజలు" అని సంబోధిస్తున్నాడు. వారు మరియు క్లోయె తానే కొరింథులోని క్రైస్తవ సమాజంలోని సభ్యులనుగా లెక్కించుకొని యుండుట, సాధ్యమే. వారు లేదా వారి గూర్చిన సమాచారం అందించుచుండినవారు కొరింథులోని సంఘము యొక్క సామాజిక జీవితంలో వ్యక్తిగతంగా జోక్యముగలవారై యుండిరని వారు పౌలుకు అందించిన వార్త సూచించుచున్నది.

క్లోయె సంబంధుల నుండి పౌలునకు అందిన సమాచారం కొంత ఆందోళన కలిగించుచుండినదై యుండినది. ఎందుకనగా, నూతనంగా స్థాపించబడిన మరియు అనుభవశూన్యమైన సంఘం విభజనలను సూచించుచుండినది. అపొల్లో, వాగ్ధాటిగలవాడు మరియు విద్వాంసుడు (అపొ. 18:24), కొరింథులోని సంఘముతో కొంత సమయం గడిపాడు. అతడు పౌలుతో తీక్షణముగా పోల్చుకొన్నాడు. జ్ఞానాతిశయముతో కూడినదై యున్నదని మనుష్యులు పరిగణించుచుండిన విషయాన్ని అపొస్తలుడు దాని విలువను బహగా తగ్గించేశాడు (1 కొరింథీ. 1:1, 2); అతని వ్యక్తిగత వేషభాషలు మరియు మాటల్లోగల చురుకుదనం గొప్ప ప్రభావమేమీ చూపలేదు (2 కొరింథీ. 10:10). గనుక కొరింథులోని క్రైస్తవులు అతి తక్కువ వ్యవధిలో ఎవరికిష్టమైన పక్షములో వారు చేరిపోయారు. నాయకత్వం కొరకు వెదకుచుండినవారు అపొల్లో పక్షం వహించారు; ఇతరులు పౌలు పక్షం వహించారు. అపొల్లో, అలెగ్జాండ్రియా నుండి ఎఫెస్సునకు, ఎఫెస్సు నుండి కొరింథునకు ప్రయాణం చేసిన స్వేచ్ఛా తీరును గమనిస్తుంటే, అతడు ధనవంతుడై యుండెనని అర్థమవుతున్నది. ఎందుకనగా ఇలాంటి ప్రయాణాలు చాలా ఖర్చులతో కూడినవై యుండినవి. అతని పాండిత్యము మరియు లౌక్యమును వెలగబెట్టు అతని కుతర్కము కొరింథులో ఉండిన కొందరిపై గట్టి

ప్రభావమే చూపించింది. జ్ఞానము, తత్త్వము, మరియు లౌక్యమును వెలగబెట్టు కుతర్కము ఐశ్వర్యవంతమైన కొరింథు పట్టణంలో నాగరికమైనవై యుండినవి. విశ్వాసులపై అపొల్లో చెరగని ముద్ర వేశాడు. అతడు వినిన సమాచారమునుబట్టి, తన యెడల మరియు అపొల్లో యెడల విశ్వాసపాత్రులైనవారి మధ్య చోటుచేసుకొనుచుండిన విభజనలు అదుపు తప్పిపోతున్నాయని పౌలు భయాందోళన చెందుచుండెను. అతని బోధ అపొల్లో బోధ కంటె ఎందుకు ఎక్కువగా ప్రాథమికైన స్థాయిలో ఉండిందో, అతడు సంఘమునకు వివరించి చెప్పాల్సిన అవసరమేర్పడింది (1 కొరింథీ. 3:1-3). అదే సమయంలో, అతడు మరియు అపొల్లో క్రీస్తు మరియు ఆయన శరీరము అనగా, సంఘము నిమిత్తము ప్రాముఖ్యత వహించకుండునట్లు తెర వెనుక ఉండటానికి ఇష్టపడుతున్నారనే విషయాన్ని సంఘం తెలుసుకొనవలెనని పౌలు ఆశించాడు (3:5, 6). తన వంతుకు, తన మూలాన విభజనలు యింకా ఎక్కువైపోతాయేమో నన్న భయం చొప్పున, ఇక మీదట పట్టణానికి ఎన్నడైనను తిరిగి రాడను తీవ్రమైన నిర్ణయంతో అపొల్లో పట్టణమును విడిచిపెట్టి వెళ్లిపోయాడు (16:12). గనుక పౌలు ఏదో ఒక చర్య చేపట్టవలసిన అవసరమున్నదని అర్థంచేసుకొన్నాడు. సంఘములో విభజనలు ఏర్పడ్డాయి, అది చాలదన్నట్టు తత్త్వమునకు సంబంధించిన పాండిత్యమునకు ఇవ్వబడవలసిన దాని కంటె ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వబడుచుండింది, గనుక పౌలు వారికి వ్రాయడం అనివార్యమయ్యింది.

తాను వ్రాయదలచిన ఉత్తరము గూర్చి మననం చేయుచుండిన తరుణంలో లేదా వ్రాయడం మొదలుపెట్టిన తర్వాత కావచ్చు, ఒక నూతన పరిణామం తాను చేపట్టిన కార్యభారమును మరి ఎక్కువ వేగవంతం చేసింది. కొరింథు నుండి ముగ్గురు స్నేహితులు పౌలు యొద్దకు వచ్చారు. వారిలో ఒకడైన స్తెఫను (Stephanas), పౌలు అకయలో చేసిన బోధలు విని మొట్టమొదట క్రీస్తునంగీకరించిన వారిలో ఒకడు (16:15-17). పేర్కొనబడిన ముగ్గురు సందర్శకుల పేర్లు వారి గూర్చి మనకు ఎంతో కొంత వివరమును తెలియజెప్పుచున్నవి. స్తెఫను అను పేరు తన ఇంటివారితో కూడ పేర్కొనబడింది గనుకను, సంఘము అతనికి మరియు అతనివంటి వారికి లోబడవలెనని పౌలు సంఘమును మనవిచేశాడు గనుకను, స్తెఫను సంఘమును నిలుకడగా నిలిపియుంచు ప్రభావమును ప్రదర్శించువాడై యుండెనని చెప్పుకొనడం క్షేమకరమవుతుంది. అతడు ఏదో ఒక మంచి హోదాలో ఉంటూ, చెప్పుకోదగిన ఆర్థిక స్థోమత ఉండియుండవచ్చు. కులలో ఇతని పేరు యుండింది. "స్టీఫెను" మరియు "స్టెఫనీ," στέφανος (*stephanos*) అనే గ్రీకు పదము నుండి ఉత్పన్నమవుతు, క్రీడల సమయంలో ఒక విజేత ధరించు కిరీటమును సూచిస్తున్నది.

స్తెఫనుతో కూడ పయనించుచుండిన ఇరువురి పేర్లు సాధారణంగా బానిలకు పెట్టబడుతాయి. "ఫొర్చూనాతు" (Fortunatus) అనే పేరునకు "అదృష్టము" అని అర్థం. ఇతనికి ఇటువంటి పేరు పెట్టబడటం వెనుక ఏదో ఒక పెద్ద కథ ఉండియుంటుంది. "అకాయికు" (Achaicus) అనగా, అకయ అనే స్థలము నుండి వచ్చినవాడని అర్థం. కొరింథు పట్టణం అకయ రాష్ట్రం లోనిదే. ఫొర్చూనాతు మరియు అకాయికు, ఈ ఇరువురు కూడ స్తెఫనుకు సంబంధించిన బానిసలై యుండవచ్చు. యజమానులు మరియు వారి

బానిసలు కూడ క్రీస్తు నంగీకరించుట వలన వారి హోదాకు ఎటువంటి నష్టము కలుగకుండా తగు జాగ్రత్త వహిస్తూనే పౌలు వారిని క్రీస్తు నొద్దకు నడిపించాడు (కొలొస్స. 3:22; 4:1).

విభజింపబడిన సంఘమును గూర్చిన పౌలు అంచనాను ధ్రువీకరిస్తూ, ఈ ముగ్గురు సందర్శకులు పౌలుకు సంఘమును గూర్చిన అదనపు సమాచారమును అందజేయుట మాత్రమే కాదు గాని, అచ్చటి సహోదరులు వ్రాసిన ఒక ఉత్తరమును కూడ వారు తీసుకొని వచ్చారు. ఈ ఉత్తరంలో, కొరింథులోని క్రైస్తవ సహోదరులు పౌలుకు అనేక సంశయాత్మకమైన ప్రశ్నలు తెలియవ్రాశారు. కొన్ని సంక్లిష్టమైన విషయాలను ఎలా పరిష్కరించుకోవాలో వారికి కచ్చితంగా తెలియడం లేదని వ్రాశారు. గనుక కొరింథీయులకు వ్రాయవలెనని పౌలు వేసుకొనిన ప్రణాళికకు నూతన అత్యవసరత మరియు దిశ ఏర్పడినవి. పౌలు వ్రాసిన ఉత్తరంలో, అతడు వారు వ్రాసిన ఒక విషయాన్ని పేర్కొన్నాడు (1 కొరింథీ. 7:1). వారు వ్రాసిన ప్రశ్నలను ఒక్కొక్క దానిని, ". . . విషయమైతే" అనే సూత్రంతో పరిచయం చేస్తూ పౌలు తన సమాధానాలు రచించాడు (7:1; 8:1; 12:1; 16:1).

పౌలు కొరింథు పట్టణమును చేరుకొనక మునుపే, ఈ పట్టణము మరియు దాని ప్రజల గూర్చిన కథలు మరియు ఇతిహాసము, పౌరాణిక గాథలు, మరియు కట్టుకథలు గ్రీకులు మరియు రోమనులు పరిపాలించుచుండిన ప్రపంచమంతా ప్రాకిపోయాయి.వ్యాపార రీత్యా ఐరోపాను మరియు ఆసియాను కలుపుచుండిన జలసంధి ఎంతో ప్రాముఖ్యమైన స్థలమై యుండింది. అతనికి ముందుండిన కైసరు (Caesar) వలె, కొరింథు పట్టణం మున్ముందు ఒక గొప్ప వర్తక కేంద్రం కాగలదని పౌలు గుర్తించియుంటాడు. కైసరు రోమా అధికారాన్ని నెలకొల్పడానికి ప్రయత్నించాడు; పౌలైతే తన ధ్యాసనంతా క్రీస్తు సువార్తను వ్యాపింపజేయుటపైనే కేంద్రీకరించాడు.

## విషయ సూచిక మరియు సంక్షిప్త వర్ణన

క్లుప్తమైన పరిచయము మరియు ముగింపుతోపాటు, పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక రెండు ప్రధాన భాగములుగా విభజింపబడింది: సావధానము మరియు సరిదిద్దుబాటు అవసరమై యుండిన సంఘములో చోటుచేసుకొని పరిణామములు (అధ్యా. 1-6) మరియు సంఘము అతనిని అడిగిన ప్రశ్నలకు అతడిచ్చిన సమాధా నములు (అధ్యా. 7-16). పౌలు కొరింథీలోని సంఘమునకు ఉత్తరము వ్రాసినందు వలన, ప్రపంచమే మారిపోయింది, పరిశుద్ధ లేఖనములు స్థానిక స్థాయిలో అన్వయింపబడుట ఆరంభమయ్యింది, మొత్తంమీద సంఘం మరి ఎక్కువ బలపరచబడింది. అపొస్తలుని సుదీర్ఘమైన మరియు అత్యధిక ప్రభావం చూపిన ఉత్తరములు: రోమీయులకు వ్రాయబడిన పత్రిక మరియు కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రిక. వాటిలో నున్న విషయాలకు సంబంధించినంత వరకు ఈ రెండు పత్రికలు ప్రస్ఫుటంగా వేరువేరై యున్నవి. రోమీయులకు వ్రాయబడిన పత్రిక, క్రైస్తవులు సువార్తను ఒక పద్ధతి ప్రకారంగాను, అపొస్తలిక విధానములోను ఇతరులకు

తెలియజెప్పుటకు దోహదపడునంత దగ్గరగా ఉన్నది; కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రిక, సంఘము క్రీస్తును ఎరుగుటకు పడుతున్న ప్రయాసములకు సంబంధించిన ఆచరణాత్మకమైన విషయాలతో వ్యవహరించున్నది. సుమారు 50 సంవత్సరముల క్రితం, ఈ రెండు పత్రికల అవసరము గూర్చి సి. కే. బ్యారెట్ ఇలా సాక్ష్యమిచ్చాడు:

> మన తరములోని సంఘం అపొస్తలిక సువార్తను పునఃకనుగొనవలసిన అవసరమున్నదని నేను నమ్ముతున్నాను; ఈ పని చేయాలంటే, సంఘానికి రోమీయులకు వ్రాయబడిన పత్రిక ఆవశ్యకమై యున్నది. ఈ సువార్తకు మరియు దాని క్రమము, క్రమశిక్షణ, ఆరాధన, మరియు నైతిక ప్రవర్తనకు మధ్య గల సంబంధమును సహితం సంఘం పునఃరన్వేశించాల్సిన అవసరమున్నది; ఈ పని చేయాలంటే, సంఘానికి కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రిక ఆవశ్యకమై యున్నది.[16]

బ్యారెట్ ఈ మాటలు రచించినప్పటి నుండి ఎన్నో దశాబ్దాలు గతించిపోయాయి, కాని అవి అతని కాలంనాటి ప్రపంచం అన్వయించుకోడానికి సముచితమైనవై యుండినట్లే ప్రస్తుత ప్రపంచం కూడ ప్రయోగాత్మకంగా ప్రయోజనపడుటకు తగినవై యున్నవి.

పౌలు కొరింథీయులకు రచించిన మొదటి పత్రిక యొక్క సంక్షిప్త వర్ణన ఈ క్రింది విధంగా ఉన్నది:

పరిచయము: పౌలు మరియు సొస్తెనేసు తెలుపుతున్న అభినందన పలుకులు (1:1-3)

I. సావధానము మరియు సరిదిద్దుబాటు అవసరమై యుండిన సంఘములోని సమస్యలు (1:4-6:20)
   A. జ్ఞానము మరియు వర్గసంబంధమైన వివాదం పొంతనలేనివై యున్నవి (1:4-4:21)
   B. నైతిక న్యాయప్రవర్త గూర్చి క్రీస్తు ఆశిస్తున్న స్వాధికార అపేక్ష (5:1-6:20)

II. సంఘమడిగిన ప్రశ్నలకు సమాధానములు (7:1-16:18)
   A. వివాహమును గూర్చిన ప్రశ్నలు (7:1-40)
   B. విగ్రహారాధన మరియు ఇతర విషయాల గూర్చిన ప్రశ్నలు (8:1-11:34)
   C. ఆత్మవరముల గూర్చిన ప్రశ్నలు (12:1-14:40)
   D. మృతుల పునరుత్థానము గూర్చిన ప్రశ్నలు (15:1-58)
   E. చిట్టచివరి విషయాలు (16:1-18)

ముగింపు (16:19-24)

# అన్వయము

## దుర్నీతి మరియు జీవితము యెడల అలక్ష్యము

Aphrodite ప్రేమ (కామోద్దీపన) దేవతయై యుండింది, కాని ఆమె సంతానము మరియు కుటుంబములకు సంబంధించిన దేవత కాదు. ప్రసవ సమయంలో అవసరమగు కాపుదల కొరకు గ్రీకులు Zeus భార్యయైన Hera వైపు, లేదా Artemis వైపు, మరియు కుటుంబ విషయాల కొరకు నిప్పు దేవతయైన నవర్ణ వైపు కన్నులెత్తి చూశారు. Aphrodite దేవతకు, ఇంద్రియ సుఖాసక్తివలన పుట్టిన బిడ్డలు ఇబ్బంది కలిగించు చుండినవారై యుండిరి. గనుక సహజంగానే, వేశ్యలు తమ గర్భములోని బిడ్డలను గర్భస్రావము గావించినప్పుడు, ఇట్టి ప్రక్రియలో తల్లులు తమ ప్రాణాలు కోల్పోయినప్పుడు, లేదా పుట్టిన బిడ్డ పర్వతముల ప్రక్కన నుండు బంజరు భూముల్లో వదిలిపెట్టబడినప్పుడు ఈ దేవత ఎక్కడైనను కనబడేది కాదు.

Aphrodite దేవత గూర్చిన పౌరాణిక గాథ దుర్నీతి మరియు చవకబారు మానవ జీవితంతోగల ఆసక్తికరమైన సమాచారమును అందజేయు సంబంధమును ప్రదర్శిస్తుంది. ఈ రెండును ఎల్లప్పుడు కలిసియుండు స్వభావంగలవై యున్నవి. గ్రీకుల పౌరాణిక గాథల ప్రకారం, Aphrodite దేవత Zeus మరియు Hera లకు పుట్టిన హాస్యగాడైన కుమారుడు, అవిటివాడు మరియు దేవతల శిల్పియైన Hephaestus యొక్క భార్యయై యుండినదని కొన్ని పర్యాయాలు చెప్పబడింది. ఏదేమైనప్పటికిని, కాలము దొర్లిపోయిన కొలది, ఆమె Ares యొక్క సహచారియగుటకు యోగ్యురాలయ్యింది. Ares యొక్క రోమీయ ప్రతిరూపము Mars అయియుండింది, అయితే Mars కొన్ని విముక్తి కలిగించు లక్షణములు కలిగియుండింది. వాటితోపాటు వ్యవసాయమునకు సంబంధించిన కారణభూతమైన విషయాలు కూడ ఉండినవి. గ్రీకుల దేవత Ares, రక్తము, గాయముపై గడ్డకట్టుకపోయిన రక్తము, మరియు చావుతో మాత్రమే సంబంధంగలదై యుండింది. పాలు కాలమునాటి కళాకృతులు కామోద్దీపన దేవతయైన Aphrodite రణరంగంలో శరీర అవయవాలు దేనికది చెల్లాచెదరుగా విడగొట్టబడిన దేహముల దేవతయైన Ares చేతిలో చెయ్యేసి ఉంటున్నట్లు చిత్రీకరించుచున్నాయి.

Aphrodite మరియు Ares సంబంధం మానవ మనస్సు గూర్చి నిగూఢముగా నున్న వ్యతిరేకార్థక భావమును ప్రదర్శిస్తుంది. ప్రజలు లైంగిక సంబంధమైన సుఖభోగమును నిబద్ధత, కుటుంబము, మరియు గృహములతో సన్నిహిత సంబంధమునకు దూరం చేసినప్పుడు లేదా దాని నుండి వేరుచేసినప్పుడు జీవితం చవకబారుదవుతుంది. లైంగిక సంబంధములో కొరవడిన నిర్బంధముతోపాటు జీవితం పట్ల చూపింపబడు దౌర్జన్యపూరితమైన నిర్లక్ష్యమునకు సంబంధించిన అదనపు సంబంధములు లేనట్లయితే, Aphrodite మరియు Ares సంబంధం యాదృచ్ఛికంగా ఏర్పడిందని ఒకరు సులభంగా కొట్టిపేయవచ్చు. పాత నిబంధనలో ఎదురయ్యే సంతానోత్పత్తికి సంబంధించిన అన్యమతారాధికులు ఇశ్రాయేలు దేవునికి హేయమైన

రెండు వాడుకలను ప్రదర్శించారు. ఒకటి, దేవదాసీ విధానము. ". . . మీ కుమార్తెలు వేశ్యలైరి, మీ కోడండ్లును వ్యభిచారిణులైరి" అని హోషేయ ప్రకటిస్తున్నాడు (హోషేయ 4:13). "నీ కళ్లములన్నిటి మీద నున్న ధాన్యమునుబట్టి నీవు పడుపు కూలిని ఆశించితివి" అని కూడ పలుకుతున్నాడు (హోషేయ 9:1). నర బలి దేవుని చేత అసహ్యించుకొనబడిన కనానీయుల మతము యొక్క రెండవ లక్షణమై యున్నది. "దేవాలయ ప్రసంగము" అని పిలువబడిన దానిలో యిర్మీయా ఇలా బోధించాడు, "అగ్నిలో తమ కుమారులను తమ కుమార్తెలను దహించుటకు . . . బలిపీఠములను కట్టుకొని యున్నారు" (యిర్మీ. 7:31). కనానీయుల విగ్రహారాధన లైంగిక సంబంధం వాస్తవంగా ఆరాధింపబడుచుండినట్లు చిత్రీకరించింది; అనుకొనని విధంగా కాదు, గాని మోలెకు (Molech) దేవతకు బల్యర్పణగా పిల్లలు వధింపబడుటను కూడ అది చిత్రీకరించింది.

ఆధునిక ప్రపంచంలో కూడ, లైంగిక సంబంధములకు సంబంధించిన స్వాతంత్ర్యం - వివాహం చేసుకొనకుండానే కలిసి జంటలుగా జీవించుట, విడాకులను సులభంగా సంపాదించుకొనుట, మరియు వర్ధిల్లుతున్న అశ్లీల చిత్ర పరిశ్రమను చిత్రీకరిస్తూ - జీవితం పట్ల నిర్లక్ష్యముతో కూడినదై యున్నది. గర్భస్రావము మానవ హక్కు వలె, పవిత్రమైన ఆచారంగా ప్రతిష్ఠింపబడుతున్నది. ప్రాచీన ప్రపంచంలో, శిశుమేధం నేటి గర్భస్రావముతో సమానమైనదై యుండింది. క్రీస్తుకు పూర్వం అనేక సంవత్సరాల క్రితం, అవాంఛితమైన బిడ్డను తీసుకొని వెళ్లి పర్వత ప్రాంతంలో వాతావరణానికి మరియు అడవి మృగముల కోసం వదిలిపెట్టడము, గ్రీకుల సర్వసామాన్యమైన వాడుకయై యుండింది. ఇటువంటి అభ్యాసములను అంగీకరించువారికి, జీవితం చవకబారుదే అవుతుంది. పౌలుండిన ప్రపంచంలో, బిడ్డను కలిగియుండుట అసౌకర్యమని భావించిన స్త్రీ, బిడ్డను గర్భస్రావం చేయడం కంటే బిడ్డను కనడమే క్షేమకరమని తర్కించింది. బిడ్డ, పుట్టక మునుపటి ఒక గంట క్రితం కంటె, పుట్టిన ఒక గంట తరువాత అదొక వ్యక్తి కాదని ఈ స్త్రీ ఒప్పింపబడి యుండవచ్చు.

లైంగిక సంబంధమైన దుర్నీతి మరియు అమాయకుల మరణము సమీప సంబంధంగలవై యున్నవి. ఎంతైనా, లైంగిక సంబంధమైన సంతృప్తి ఒక నూతన జీవం/జీవి ఉనికి కలిగియుండుటతో సంబంధగలదై యున్నది. ఈ రెండింటి యెడల అనగా, లైంగికమును వ్యక్తము చేయుట మరియు జీవితము పట్ల గల గౌరవము, కలిసి హెచ్చగుతుంటాయి లేదా కలిసి తగ్గిపోతుంటాయి. లైంగిక సంబంధం కేవలము ఇష్టసిద్ధి కొరకు మాత్రమే ఉద్దేశింపబడినదైనట్లయితే, త్వరలోనే అది ఆశించినంతటి ఇష్టసిద్ధిని కూడ కలుగజేయదు. లైంగిక సంబంధాల స్థానంలో ప్రత్యామ్నాయంగా నిబద్ధతను నిలబెట్టి, ఆధునిక ప్రపంచం మరొక పర్యాయం ప్రాచీన పద్ధతుల వైపు మళ్లింది.

---

సూచనలు

[1]డయాస్పొర διασπορά (*diaspora*) అనే పదము క్రొత్త నిబంధనలో ముమ్మారు ప్రయోగింపబడింది: యోహాను 7:35; యాకోబు 1:1; మరియు 1 పేతురు 1:1. చివరి రెండు

సందర్భములలో, ఈ పదము చెదరిపోయిన క్రైస్తవులను సూచిస్తుంది. పరలోకం - క్రైస్తవుల స్వదేశం. అయితే యూదులకు, అది కనాను దేశమై యుండింది. [2]Herodotus *Persian Wars* 2.167. హెరొడొటస్ (సుమారు క్రీ.పూ. 484-425), ఒక గ్రీకు చరిత్రకారుడు, హేలికార్నస్సస్లో (ఆధునిక బోడ్రమ్, టర్కీలో) నివసించుచుండెను. ఇతడు "చరిత్ర పిత" అని పిలువబడుచుండెను, ఎందుకనగా సమాచారములను ఒక పద్ధతి ప్రకారంగా సేకరిస్తూ, వాటిని చారిత్రాత్మకమైన వృత్తాంతముగా ఏర్పాటుచేయుచుండిన సుపరిచితమైన చరిత్రకారులలో అతడు మొదటి చరిత్రకారుడై యుండెను. ఇతడు రచించిన గ్రీకో-పర్షియన్వార్స్ (గ్రీకులు-పారసీకుల యుద్ధములలో) ఆ దినములలో నెలకొని యుండిన భౌగోళిక చిత్రము, ప్రజలు మరియు వాడుకల గూర్చిన విలువైన నోట్సు కలదు. అతని రచనలు ఇతరులు అతనికి అందించిన సమాచారముల మీద ఆధారపడియుండినందువలన, అతని రచనలలో పొరపాట్లుండుటకు అవకాశములు కలవు; అట్లయినప్పటికిని, చరిత్రను మరియు బైబిలును అధ్యయనము చేయు విద్యార్థులకు అవి ఎంతో ప్రయోజనకరమై యుంటున్నవి. [3]రోమా సామ్రాజ్యము మొదలైన ప్రారంభ కాలము సాధారణంగా, శాసన సభ ఆక్టోవియస్కు "ఆగస్టస్" అనే బిరుదునిచ్చిన క్రీ.పూ. 27 సంవత్సరముగా సూచింపబడుతున్నది. [4]గల్లియో విషయమైన చారిత్రాత్మక సమాచారము గూర్చిన మంచి సారాంశము, Klaus Haacker, "Gallio," in *The Anchor Bible Dictionary*, ed. David Noel Freedman (New York: Doubleday, 1992), 2:901-3 రచనలో ఇవ్వబడి యున్నది. [5]దేమేత్రి దేవాలయము యొక్క శిథిలాలు, కొరింథు పట్టణము యొక్క సరిహద్దులకు వెలుపల, ఆక్రోకొరింథ్యొక్క ఏటవాలుగా నున్న మైదానములలో ఉన్నాయి. భోజనము చేయబడుచుండిన గదులు మరియు సంబంధింత కళాఖండాలు పురావస్తు త్రవ్వకాలలో బయటపడ్డాయి. (Nancy Bookidis and Ronald Stroud, *Demeter and Persephone in Ancient Corinth* [Princeton: American School of Classical Studies, 1987].) [6]కొరింథు పట్టణములో లభించిన శిలాశాసనములు John Harvey Kent, *The Inscriptions, 1926–1950, Corinth,* vol. 8, pt. 3 (Princeton, N.J.: American School of Classical Studies at Athens, 1966)లో ప్రచురింపబడినవి. [7]ప్రాచీన పట్టణములు షుమారు అర లక్ష జనాభాను కలిగియుండినవనే Preston Duane Warden and Roger S. Bagnall, "The Forty Thousand Citizens of Ephesus," *Classical Philology* 83 (July 1988): 220–23లో అంచనావేయబడింది. [8]Strabo *Geography* 8.6.20. [9]Jerome Murphy-O'Connor, *St. Paul's Corinth: Texts and Archaeology*, 3rd rev. and exp. ed. (Collegeville, Minn.: Liturgical Press, 2002), 56. [10]Strabo *Geography* 8.6.20.

[11]Epidaurus, Saronic Gulf జలసంధికి సమీపాన (southeast of Corinth's isthmus) ఉండిన ఒక చిన్న నగరమై యుండింది. ఇది ఆరోగ్య దేవత Apollo ఆరోగ్యము, ఔషధము దేవతయై స్వస్థతను చేకూర్చునదైన Asclepius దేవత యొక్క జన్మస్థలమై యున్నదని నమ్మబడుచు, ఇది స్వస్థపరచు దేవతాలయమునకు, గ్రీకు ప్రపంచంలో అత్యధిక ప్రజాదరణ పొందిన స్వస్థత కేంద్రములలో ఒక దానికి ముఖ్యమైన స్థలమై యుండినది. ఈ దేవత వారు స్వస్థపడటానికి వారు చేయవలసినదేమిటో తెలియజెప్పు స్వప్నముల ద్వారా వారిని స్వస్థపరచుననే భావనతో, రోగులు *enkoimeteria*లో, పండుకొనడానికి 160 గదులుండిన విశాలమైన హాలులో పండుకొని రాత్రి సమయమును వెళ్లబుచుచుండిరి. [12]Suetonius *Life of Claudius* 25.4. [13]F. F. Bruce, *Paul: Apostle of the Heart Set Free* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 251. [14]Suetonius *Life of Claudius* 25.4. [15]Dio Chrysostom *Discourses* 8.9. [16]C. K. Barrett, *A Commentary on the First Epistle to the Corinthians*, Harper's New Testament Commentaries (San Francisco: Harper & Row, 1968), v–vi.